సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం 12, మార్చి 2025 8 పేజీలు



# పేదల అనుకూల బడ్జెట్ ప్రవేశపెట్టాలి

### ప్రధాన సమస్యలను సభ దృష్టికి తీసుకొస్తా : ఎమ్మెల్యే కూనంనేని



కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ప్రజా ప్రభుత్వంగా చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సామాన్య, మధ్యతరగతి వర్గాలకు మేలుచేసే బడ్జెట్టును ప్రవేశపెడుతుందని ఆశిస్తున్నానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర బడ్జెట్టును ప్రవేశపెడుతున్న సందర్భంగా అయన మాట్లాడుతూ ఆర్థిక శాఖా మంత్రి మల్లుభట్టి విక్రమార్కకు ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు కొత్తగూడెం నియోజకవర్గంపై పూర్తి అవగాహన ఉందని, నియోజకవర్గానికి కావాల్సిన కేటాయింపులపై ఇప్పటికే పలుమార్లు లేఖలు అందించామని తెలిపారు. సాగునీటి, త్రాగునీటి ప్రాజెక్టులు, సీతారామ ప్రాజెక్టు, సింగరేణి భూగర్భగనులు, కేటీపీఎస్ తదితర ప్రాజెక్టులకు ప్రోత్సహాన్ని అందిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంశాలను పూర్తిగా పరిశీలించిన అనంతరం తన స్పష్టమైన అభిప్రాయాన్ని సమావేశాల్లో ప్రస్తావిస్తానని తెలిపారు.



- మెరుగైన మందులు
- ఇన్ పేషెంట్లకు భోజన వసతి
- రక్షిత తాగునీటి సౌకర్యం
- డయాలసిస్ సేవలతో డబ్బులు ఆదా

# సర్కారు దవాఖానకు సమకూరుతున్న సౌకర్యాలు

చర్ల, సూర్య (మేజర్ న్యూస్) : చర్ల మండల కేంద్రంలోని సర్కారు దవాఖానాలో గతంలో అర కొరా సౌకర్యాలతో, ఔషధాల లేమితో చతికిలబడ్డ వైద్యం ప్రజాసంఘాలు , రాజకీయ పార్టీలు చేసిన పోరాటం వల్ల ఒక్కొక్కటిగా సౌకర్యాలు ఏర్పాటు చేస్తుండడంతో ప్రస్తుతం ఆ ఆసుపత్రికి వైద్యం కోసం రోగులు క్యూ కడుతున్నారు. గత రెండేళ్ల క్రితం వరకు వైద్యులు, సిబ్బంది, సౌకర్యాల లేమితో మండల కేంద్రంలోని ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బాట పట్టారు. గత కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపి సామాజిక ఆరోగ్య కేంద్రానికి ముగ్గురు డాక్టర్లను, సిబ్బందిని నియమించారు. 2లో



- కుటుంబ అభివృద్ధికి పునాది లాగా సొంతిల్లు పని చేస్తుంది
- 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్లకు నిధుల విడుదల
- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి

# గ్రీన్ ఛానల్‌లో నిధులు విడుదల

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సూర్య బ్యూరో/ వైరా మేజర్ న్యూస్ మార్చి -11: ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఏర్పడకుండా గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, వైరా మండలం పుణ్యపురం గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సీపీ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ, శంకుస్థాపన చేసి, ఇందిరమ్మ ఇంటి లబ్దిదారులైన దంపతులకు నూతన వస్త్రాలను అందజేశారు. 2వ పేజీలో...



# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

### కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్ లైన్ లో నమోదు చేయాలి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)- పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి బాధ్యతగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.మంగళవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలోని కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్పీ రోహిత్ రాజు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. 2లో



# వైరాలో అంతర్రాష్ట్ర దోపిడీ దొంగలు అరెస్టు

- దోపిడిదొంగల నుంచి32 లక్షల రూపాయలు
- 24 లక్షల రూపాయల విలువైన బంగారం రెండు కార్లు స్వాధీనం





5లో

# దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీ పై అపోహలు వద్దు



4లో

- దివ్యాంగులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి
- మీసేవ కేంద్ర నిర్వాహకులు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కల్పించాలి

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

5లో



## అంతర్ రాష్ట్ర దొంగలను పట్టుకున్న పోలీసులకు రివార్డులు

5లో

సిఐ ఎస్ఐలను ప్రత్యేకంగా అభినందించిన సి పి సునీల్ దత్

# సర్కారు దవాఖానకు సమకూరుతున్న సౌకర్యాలు





మొదటి పేజీ తరువాయి

ప్రస్తుత కలెక్టర్ ఆసుపత్రిలోని సౌకర్యాలను మెరుగుపరిచే పనిలో పడ్డారు. గతంలో హాస్పటల్ లో తాగునీటి కోసం ఏర్పాటుచేసిన వాటర్ ప్యూరిఫైయర్ మరమ్మత్తులకు గురవడంతో ఆసుపత్రికి వచ్చే రోగులు,అక్కడ పనిచేసే సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. నూతన వాటర్ ప్యూరిఫైయర్ ఏర్పాటుచేసి రక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడంతో ఇప్పుడు రోగులకు మందులతో పాటు మంచినీళ్లు కూడా అందుతున్నాయి.

### తీరిన ఔషధాల లోటు

చర్ల మండల కేంద్రంలోని ఆసుపత్రి గతంలో ప్రసూతి కేంద్రంగా ఉన్నప్పుడు డ్రగ్ ఐడి లేకపోవడంతో రోగులకు ఇచ్చే మందులను కొయ్యూరు ప్రాథమిక ఆసుపత్రి నుండి తీసుకువచ్చేవారు. అప్పట్లో ఉదర సంబంధిత అనారోగ్యానికి సంబంధించిన మందులైన పాంటాప్రజోల్, జ్వరం తగ్గించే పారాసిటమాల్ ఇంజెక్షన్ తదితర ఔషధాలు కొరత రోగులను ఇబ్బందులకు గురి చేసేది.ఆసుపత్రి సామాజిక ఆరోగ్య కేంద్రంగా గుర్తింపు పొందడంతో డ్రగ్ ఐడి రావడం దీనికి తోడు జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోనే ఔషధ నిలయం పెట్టడంతో మందుల కొరత తీరింది. అన్ని రోగాలకు మందులు లభ్యమవుతున్నాయి.

### పౌష్టికాహారంతో భోజన వసతి భేష్

ప్రభుత్వ ఆసుపత్రికి అనారోగ్యంతో వచ్చి ఇన్ పేషెంట్ గా చేరిన రోగులకు ఒక్క పూట భోజన వసతి కల్పిస్తున్నారు. భోజనంలో అన్నం, పప్పు, కూరగాయలు,మజ్జిగ,గుడ్డు, అరటిపండు ఇస్తున్నారు. ఈ సౌకర్యం ప్రత్యేకంగా వంటమనిషిని నియమించి వంటశాలలో అవసరమైన వస్తువులను సమకూర్చారు.ఆసుపత్రిలో వైద్యంతో పాటు పౌష్టికాహారం లభిస్తుండడంతో రోగులు తొందరగా అనారోగ్యం బారి నుండి కోలుకుంటారని వైద్యులు తెలుపుతున్నారు.

### డయాలసిస్ సౌకర్యంతో.....డబ్బులు ఆదా

మారుమూల మండలమైన చర్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మూత్రపిండాల సంభందించిన వ్యాధికి చికిత్స చేసేందుకు ప్రత్యేకంగా డయాలసిస్ వార్డును ప్రారంభించడంతో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగులకు ఆర్థికంగా ఉపశమనం కలిగింది.గతంలో పట్టణాలలోని ఆసుపత్రులకు వెళ్లి డబ్బు ఖర్చుపెట్టి డయాలసిస్ చేయించుకున్న వారు ప్రస్తుతం చర్ల సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా డయాలసిస్ చేయించుకుంటున్నారు.డయాలసిస్ కోసం డబ్బులు ఖర్చు పెట్టే బాధ తప్పిందని రోగులు అంటున్నారు.

### వేధిస్తున్న వైద్యుల కొరత

ప్రస్తుతం చర్ల సి హెచ్ సి లో ఒక ఎంబిబిఎస్, ఇద్దరు దంత వైద్యులు, ఐదుగురు నర్సింగ్ సిబ్బంది సేవలందిస్తున్నారు.వీరితో పాటుగా ఒక ప్రసూతి వైద్య నిపుణులు,పిల్లల వైద్యులు,అనస్థీషియా నిపుణులను నియమించాలని,సరిపడా నర్సింగ్ సిబ్బందిని నియమించాలని మండల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు కోరుతున్నారు.

# పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలి

మొదటి పేజీ తరువాయి



పలు పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న కేసులు వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేసులు పెండింగ్ ఉండడానికి గల కారణాలను తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు కేసుల పురోగతి వివరాలను ఉన్నతాధికారులకు తెలియజేస్తూ కేసులలోని ప్రతి విషయాన్ని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలని సమావేశంలో పాల్గొన్న కోర్టు డ్యూటీ అధికారులకు తెలియజేసారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై క్రమశిక్షణా చర్యలు ఖచ్చితంగా తీసుకుంటామని హెచ్చరించారు. నాన్ బెయిలబుల్ వారెంట్స్ జారీ విషయంలో అలసత్వం వహించచకుండా వ్యవహరించాలని సూచించారు.నేరస్థులకు శిక్ష పడే విధంగా కృషి చేసి కన్విక్షన్ రేటును పెంచాలని కోరారు.ఏవైనా సందేహాలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల సలహాలు సూచనలతో కేసుల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఐటీ సెల్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఎస్సైలు హారిక,హసీనా, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణి



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)**– కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార నగేష్ ఆధ్వర్యంలో కొదుమూరి సురేష్ బాబు, కృష్ణవేణి దంపతుల 33వ పెళ్లిరోజు సందర్భంగా మంగళవారం బీద కుటుంబానికి ఒక నెల నిత్య అవసర సరుకులు, టిక్కి బియ్యం ఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులు కొదుమూరి లక్ష్మణ్ రావు, వారణాసి వసంత , కమిటి సభ్యులు పట్టణ ఆర్గనైసింగ్ సెక్రటరీ గునిపాటి సుధాకర్, కోషాధికారి నరేంద్రుల రిషి కుమార్, చుంచుపల్లి మండల మహాసభ అధ్యక్షులు వారణాసి సురేష్, దాచేపల్లి పిచ్చయ్య, వల్లల రమణ (దివ్య ట్రెండ్స్) పట్టణ కన్వీనర్, కొయ్యాడ నగేష్, ఉప్పల శ్రీనివాస రావు, దారా కిరణ్, తమ్మిశెట్టి రమేష్, మిట్టపల్లి పాండయ్య, కంభంపాటి దుర్గాప్రసాద్, రావికంటి మనోహర్ , చల్లా శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గ్రీన్ ఛానల్‌లో నిధులు విడుదల






మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 10 సంవత్సరాలు గత ప్రభుత్వ హయాంలో ప్రజలు పడిన ఇబ్బందులు గమనించి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లను అందించాలనే లక్ష్యంతో 4 లక్షల 50 వేల ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలకు అదనపు ఇండ్లు మంజూరు సైతం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదలకు 4 విడతల్లో 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో సొంత ఇండ్లు అందించే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాన్ని జనవరి 26న రాష్ట్రంలోని అన్ని మండలాల్లో ఒక పైలెట్ గ్రామాన్ని ఎంపిక చేసుకొని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. పుణ్యపురం గ్రామంలో 5 కోట్ల 50 లక్షల రూపాయల ఖర్చుతో 108 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసుకొని, నేడు నిర్మాణాలకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో 2004 నుంచి 2014 మధ్యలో సుమారు 23 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టించామని అన్నారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఇంటి నిర్మాణానికి ఎటువంటి నిబంధనలు లేవని మంత్రి తెలిపారు. పేదలకు 4 విడతలలో ఇందిరమ్మ ఇండ్ల ఆర్థిక సహాయం అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయలు మొత్తం ఐదు లక్షల సహాయం పేదలకు ఇంటి కోసం అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆర్థికంగా ఎటువంటి ఇబ్బందులు ఉన్న గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకే సారి 21 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేశామని అన్నారు. మార్చి చివరి నాటికి రైతులందరికీ తప్పనిసరిగా రైతు భరోసా నిధులు అందుతాయని మంత్రి తెలిపారు. 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సులలో ప్రయాణం వంటి పథకాలను అమలు చేశామని మంత్రి గుర్తు చేశారు. నిరుద్యోగ యువతకు దేశంలో ఎక్కడా లేనివిధంగా మొదటి సంవత్సరంలోనే 56 వేల ఉద్యోగాలను కల్పించామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను సైతం పూర్తి చేసి పేదలకు అందిస్తున్నామని తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పేదలకు రాజకీయ పార్టీలు, కుల మతాలకతీతంగా అర్హులకు ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. రైతుల ఇబ్బందులను తొలగించేందుకు ధరణి రద్దు చేసి భూ భారతి చట్టం తీసుకొని వచ్చామని, 11 వేల 600 కోట్లతో 58 అసెంబ్లీ నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా సమీకృత గురుకులం నిర్మాణం చేపడుతున్నామని, మన వైరా నియోజకవర్గంలో కూడా 200 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో పిల్లల కోసం పాఠశాల నిర్మాణం జరుగుతుందని మంత్రి తెలిపారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు డైట్ చార్జీలు, కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచామని అన్నారు. గతంలో ప్రభుత్వాలు తెచ్చిన అప్పులకు వడ్డీలు కడుతూ ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, పేదల శ్రేయస్సు కోసం పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు ఆశీస్సులు అందించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునేందుకు స్థానికంగా ఇసుక తెచ్చుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పెట్టుబడి పెట్టలేని వారికి మహిళ సంఘాల ద్వారా సాధారణ వడ్డీకి లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు కలెక్టర్ తీసుకున్న చర్యలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల గురించి మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, కేవలం ఒక ఇంటిగా కాకుండా కుటుంబం ఆశలు దీనిపై ఉంటాయని గుర్తుంచుకొని పని చేయాలని మంత్రి ఆదేశించారని తెలిపారు. సొంత ఇల్లు ఉంటే కుటుంబ అభివృద్ధికి పునాదిలా పని చేస్తుందని, పిల్లల చదువు, మహిళల ఆర్థిక స్థిరత్వానికి ఉపయోగపడుతుందని అన్నారు. మన సొంత ఇండ్లు నిర్మించుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉంటామో, అంతే జాగ్రత్తగా పేదలకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. గత 2 నెలల నుంచి లబ్దిదారులకు, మేస్త్రీలకు పలు దఫాలుగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై శిక్షణ కార్యక్రమాలు అందించామని, ప్రభుత్వం అందించిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ నాణ్యమైన ఇండ్లను నిర్మించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో మనకు ఇచ్చిన లక్ష్యం మేరకు 3 వేల ఇండ్ల మార్కింగ్ పూర్తి చేశామని, ప్రతి లబ్దిదారుడు , మేస్త్రీతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని వాడుకుంటూ సొంతింటి కలను నిజం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు సొంత ఇల్లు అందిస్తున్నామని అన్నారు. ప్రజలు ఇచ్చిన శక్తితో సీఎం రేవంత్ రెడ్డి, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు వైరా మండలంలో ఈశాన్యం వైపు ఉన్న పుణ్యపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకున్నామని తెలిపారు. పుణ్యపురం గ్రామంలో దాదాపు 108 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని తెలిపారు. కోటి 70 లక్షల రూపాయలతో సిరిపురం నుంచి పుణ్యవరం వరకు రోడ్డు మంజూరు చేసామని, అదేవిధంగా గ్రామంలో 50 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని అన్నారు. రైతు భరోసా క్రింద గ్రామంలో 511 మంది రైతులకు అధికారులు 66 లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు అందించామని అన్నారు. మన గ్రామంలో 149 మంది రైతులకు కోటి 34 లక్షల వరకు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు పుణ్యపురం గ్రామస్తులు మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, హౌసింగ్ పిడి బి. శ్రీనివాసరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కె. సత్యనారాయణ, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, వైరా మండల తహసీల్దార్ కెవి. శ్రీనివాసరావు, ఎంపీడీఓ సరస్వతి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో ముజాహిద్‌కు వీల్ చైర్ అందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్






**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్‌న్యూస్)–** గర్భిణీ స్త్రీలకు వికలాంగులకు తన ఆటోలో ఉచితంగా ఎక్కించుకొని గమ్యానికి తీసుకెళ్తు సామాజిక సేవ చేస్తున్న మహమ్మద్ ముజాహిద్‌కు మరింత సేవ చేసేందుకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఉచితంగా వీల్‌చైర్‌ను అందించారు. ఇల్లందు పట్టణంలో సామాజిక సేవ దృక్పథంతో ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్న మొహమ్మద్ ముజాహిద్ రహదారిలో ఎక్కడైనా గర్భిణీ స్త్రీలు నిలబడి ఉన్న, వికలాంగులు కనపడిన తన ఆటో ఆపి ఉచితంగా ఎక్కించుకొని గమ్యానికి తీసుకెళ్తూ తన సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నాడు. ఈ సమాచారం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వికలాంగులకు వీల్ చైర్‌ను అందిస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావాల్సిందిగా ముజీద్‌ను ఆహ్వానించడంతో మంగళవారం కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన మహమ్మద్ ముజీదుకు జిల్లా కలెక్టర్ వీల్ చైర్ ని ఉచితంగా అందజేశారు. ఆటోలో ఎక్కి దిగుతున్న క్రమంలో గర్భిణీ స్త్రీలను వికలాంగులను వీల్ చైర్‌లో తీసుకెళ్లాలని కలెక్టర్ కోరారు. ఒక సామాన్యుడై ఉండి తన ఆటోలో ఉచితంగా వికలాంగులకు గర్భిణీ స్త్రీలకు సేవ చేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఆటో కార్మికుడు ముజీద్లో ఉన్న సేవా దృక్పథాన్ని గుర్తించాలని ఆ విధంగా మరికొంతమంది ముందుకు వచ్చి పేదవారికి నిస్సాయ స్థితిలో ఉన్నవారికి ఉచిత భోజనము ఉచిత ప్రయాణాన్ని అందిస్తారని అందించాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా శంభాజీ మహారాజ్ 336వ వర్ధంతి వేడుకలు

**భారత భావితరాల గౌరవానికి దిక్సూచి శంభాజీ**

**శంభాజీ చిత్రపటానికి నివాళు లర్పించిన ప్రముఖులు**



**కొత్తగూడెం టౌన్ సూర్య, ( మేజర్ న్యూస్)–** చత్రపతి శివాజీ తనయుడు విరోచిత పోరాట హైందవ వీరుడు శంభాజీ మహారాజ్ 336 వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని సింగరేణి సూపర్ బజార్ సెంటర్లో శివాజీ మహారాజ్ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురు శంభాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ సేన నాయకులు ఆళ్ళ మురళి తో పాటు పలువురు మాట్లాడుతూ విరోచిత పోరాట హైందవ వీరుడు చత్రపతి శంభాజీ మహారాజ్ భారత భావితరాల గౌరవానికి దిక్సూచిగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంభాజీమహారాజ్ ను ఆనాటి హైందవ వ్యతిరేకులు ఆయనను క్రూరంగా హింసించిన ఆదరకుండా బెదరకుండా ప్రాణ త్యాగం చేయడం జరిగిందన్నారు. సంబాజీ మహారాజ్ ప్రాణత్యాగం చేసిన నేటికి 336 ఏళ్ళ గడుస్తున్నా ఆయన చేసిన త్యాగాలను హైందవ జాతి మర్చిపోలేదన్నారు. ఈ సందర్భంగా పలువురు జాతీయ వాదులు మాట్లాడుతూ శంభాజీ మహారాజ్ గురించి సామాన్యులకు సైతం అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ ,కోనేరు సత్యనారాయణ, కోనేరు పూర్ణచంద్రరావు, ఊకంటి గోపాలరావు,దేవి ప్రసన్న, కొల్లు పద్మ, వాణి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎండిసి వద్ద ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** ఎన్ఎండిసి , యూనియన్స్ పెడరేషన్ నిర్ణయంలో భాగంగా మంగళవారం "13వ" రోజు ఎన్ఎండిసి, ఎస్ఐయూ పాల్వంచ గేట్ ముందు , (ఐఎన్ టియూసి, ఏఐటీయూసీ,సిఐటీయూ )కార్మిక యూనియన్ల ఆధ్వర్యంలో, కార్మికులు, జనవరి, 2022 నుండి పెండింగ్‌లో ఉన్న వేజ్ రివిజన్ వెంటనే ఇంప్లిమెంట్ చేయాలనీ ధర్నా చేపట్టారు. అట్లాగే పాల్వంచలోని ఎన్ఎండిసి,స్పాంజ్ ఐరన్ యూనిట్ ని డెవలప్మెంట్ చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే డిమాండ్స్‌తో నల్ల బ్యాడ్జిలుజీలు ధరించి, నిరసన కార్యక్రమము చేయడం జరిగింది.

# గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియంలో ప్రవేశాలకు దరఖాస్తులు

**ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**



**భద్రాచలంఐటిడిఏ, సూర్య (మేజర్ న్యూస్) –** 2025 – 26 విద్యా సంవత్సరంనకు గాను పూర్వ ఖమ్మం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో నిర్వహించబడుతున్న (2) మోడల్ స్పోర్ట్స్ స్కూల్స్ కిన్నెరసాని( బాలురు), కచనపల్లి (బాలికలు), వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోనేపల్లి, హైదరాబాదు నందు 05 తరగతి ఇంగ్లీష్ మీడియంలోప్రవేశాలకు భద్రాద్రి కొత్తగూడెం, జిల్లాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశములకు ఎంపిక డివిజన్ స్థాయిలో ఈనెల 16 మార్చి 25 నుండి 18 మార్చి 25 వరకు, జిల్లాస్థాయిలో 26 మార్చ్ 25 నుండి 28 మార్చ్ 25 వరకు జరుగునన్నారు. కావున 05 తరగతి నందు ప్రవేశం కొరకు 31–8– 2025 నాటికి 9 నుండి 11 సంవత్సరంల వయసు కలిగిన ఆసక్తి గల గిరిజన విద్యార్థిని, విద్యార్థులు అన్ని ధ్రువీకరణ పత్రములతో 11 మార్చి 2025 నుండి 17 మార్చి 2025 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన విద్యార్థులు మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసానిలో, ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లిలో సమర్పించి ఎంపిక కొరకు డివిజనల్ స్థాయిలో ఈనెల 16 నుండి 18 వరకు జరుగు ఎంపికలలో హాజరుకావాలని ఆయన అన్నారు. జిల్లా స్థాయి ఎంపికలలో బ్యాటరీ టెస్ట్ (9 అంశములు) నందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు 26 మార్చి 2025 నుండి 28 మార్చ్ 2025 వరకు తుది ఎంపికలు నిర్వహించి, ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు 5వ తరగతిలో ప్రవేశం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ ఎంపికల కొరకు తదుపరి సమాచారం కొరకు ఖమ్మం జిల్లా వారు ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉసిరికాయలపల్లి, ఖమ్మం జిల్లా, మోడల్ స్పోర్ట్స్ స్కూల్ కిన్నెరసాని, భద్రాద్రి జిల్లా ప్రధానో పాధ్యాయులను సంప్రదించాలని ఆయన అన్నారు. సంబంధిత వ్యాయామ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు,ఈ విషయాన్ని గమనించి, ఆసక్తిగల విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయి ఎంపికలకు హాజరు అగునట్లు చూడాలని ఆయన అన్నారు.

# దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీ పై అపోహలు వద్దు..



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** దివ్యాంగులకు యూనిక్ డిజబులిటీ ఐడి కార్డు జారీపై ఎటువంటి అపోహలు వద్దు అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మహిళా, శిశు,వయోవృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు, మీసేవ కేంద్ర నిర్వాహకులకు యూనిక్ డిసబిలిటీ ఐడి కార్డ్ జారీపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులకు యూనిక్ డిజిటబులిటీ ఐడి కార్డు జారీపై ఎన్నో రకమైన అపోహలు కలిగి ఉన్నారని, వాటిని నివృత్తి చేయడం కొరకే ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.దివ్యాంగులకు ఇకపై సదరం సర్టిఫికెట్ల జారీ విధానం ఉండదని, వారికి యూడీఐడీ కార్డులు జారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. వైద్యులు ధ్రువీకరించిన వైకల్య శాతం సర్టిఫికెట్‌ను, దివ్యాంగుల పూర్తి వివరాలను యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు.సదరం సర్టిఫికెట్ కలిగి ఉన్నవారు డిఆర్డిఏ కార్యాలయంలో సంప్రదించడం ద్వారా వారికి యూడిఐడి నెంబర్ ఇవ్వడం జరుగుతుందని, కార్డు కావలసినవారు మీసేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. మీసేవ కేంద్రాల్లో వివిధ అవసరాలపై వచ్చిన దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. దివ్యాంగుల అభివృద్ధి కొరకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఉపకరణాలు పై దివ్యాంగులకు అవగాహన ఉండాలని ప్రభుత్వ ప్రోత్సాహకాలను వినియోగించుకొని అభివృద్ధి చెందాలని కలెక్టర్ సూచించారు. మీసేవ కేంద్రాలన్నిటిలోను ప్రభుత్వ పథకాలు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి బస్ పాస్ ఎలా దరఖాస్తు చేసుకోవాలి అన్నిటికీ సంబంధించిన బ్యానర్లు లేదా పోస్టర్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీ సేవ కేంద్రాలకు వచ్చే దివ్యాంగులు వద్ద అధిక రుసుము వసూలు చేసిన, వారికి అందించే సేవల లో అలసత్వం ప్రదర్శించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, మహిళా, శిశు, వయోవృద్ధులు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనినా, జిల్లా ఉపాధి కల్పనాధికారి శ్రీరామ్, కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెంట్ రామ్మోహన్, విద్యాశాఖ కోఆర్డినేటర్ సైదులు, దివ్యాంగ సంఘాల ప్రతినిధులు, దివ్యాంగులు, మీసేవ కేంద్రాలు నిర్వాహకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మండల ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి





**ఆసుపత్రిలో పలు రికార్డులను పరిశీలించిన డీఎంహెచ్ఓ**

**వేసవికాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** చంద్రుగొండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మంగళవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేరుకున్న డిఎంహెచ్ఓ భాస్కర్ నాయక్ ముందుగా సిబ్బంది హాజర్ రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం ల్యాబ్ లోకి వెళ్ళి ల్యాబ్ రిజిస్టర్లు, ఫార్మా స్టోర్ రూమ్ స్టాక్ వివరాలను రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం సంభవించడంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాగే ఎండ దెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, సూచనలు, కల్పించాలన్నారు. ప్రజలు కూడా ఎండ దెబ్బ తగలకుండా తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎవరైనా ఎండ దెబ్బకు గురైనట్టు అనిపిస్తే వెంటనే ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చి వైద్య సేవలు అందించాలన్నారు. ఎండ దెబ్బ తగిలిన వారికి వెంటనే ఓఆర్ఎస్ నీళ్ళు తాగించి తడిగుడ్డతో ఒంటిని తుడవాలన్నారు. ఇలా చేయడం ద్వారా ఎండదెబ్బ తగిలిన వారు త్వరగా కోలుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ కనకం తనూజా, వెంకట ప్రకాష్, హెడ్ నర్స్ శోభ, ఫార్మా సిస్టర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ కిరణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# లక్ష్మయ్య పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**అశ్వాపురం సూర్య మేజర్ న్యూస్)–** మండలం పరిధిలో తుమ్మలచెరువు గ్రామపంచాయతీ పరిధిలోని కుర్నపల్లి కొత్తూరు గ్రామానికి చెందిన సోయం లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందినాడు. మంగళవారం ఆయన పార్థివదేహానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈకార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓరుగంటి బిక్షమయ్య, నెల్లిపాక సహకార సంఘాలు అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్ రాష్ట్ర దొంగ హల్చల్

### -కానిస్టేబుల్ పై కత్తితో దాడి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లిలో అంతర్ రాష్ట్ర దొంగ బీభత్సం సృష్టించాడు. గత కొంత కాలం నుండి సత్తుపల్లి లో వరుస దొంగతనాలతో ప్రాంత ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సత్తుపల్లి సీఐ కిరణ్ గట్టి నిఘా నుంచి ఏర్పాటు చేశారు. పాత నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకునే ఆ క్రమంలో సోమవారం రాత్రి ఆంధ్ర ప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా చాట్రాయి మండలానికి చెందిన తిరువీదుల సురేందర్ 25 సంవత్సరాల అంతరాష్ట్ర దొంగ సత్తుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో ఓ అనుమానితుడు తచ్చట్లాడుతున్నాడని తెలుసుకున్న ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ అతన్ని గమనించే క్రమంలో అంతర్రాష్ట్ర దొంగ వేంసూర్ రోడ్లోకి పరారయ్యాడు. వెంబడిస్తూనే నరేష్ తెలివిగా సత్తుపల్లి సిఐ కిరణ్ కి సహ ఐడి పార్టీ కానిస్టేబుల్స్ కి సమాచారం అందించి దొంగని వెంబడించాడు. రాత్రి సుమారు గం 9. 45 నిమిషాలకు సమయంలో వేంసూర్ రోడ్ లో గల మెట్ట ఆంజనేయ స్వామి దేవాలయం ఎదురుగా అంతర్రాష్ట్ర దొంగ బైక్ కి అత్యంత ధైర్యసహసాలతో నరేష్ మోటార్ సైకిల్ ని అడ్డం పెట్టి పట్టుకున్నాడు. వెంటనే దొంగ జేబులో నుంచి పదునైన తల్వార్ ని తీసి విచక్షణారహితంగా కానిస్టేబుల్ నరేష్ పై అంతర్రాష్ట్ర దొంగ సురేందర్ దాడి చేశాడు. వంటి చేత్తో ఎలాంటి ఆయుధం లేకుండా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా కత్తితో దాడి చేస్తున్నా ,ఒంటినిడా గాయాలైనా సరే, రక్తం కారుతున్నా సరే భయపడకుండా దొంగని గట్టిగా ఒడిసి పట్టుకొని పెద్దగా కేకలు వేస్తూ





రోడ్డుపై వెళ్లే వారిని అలర్ట్ చేశాడు. దొంగ కత్తిపోట్లకు విపరీతంగా రక్తం కారుతుండగా స్పృహ తప్పే క్రమంలో స్థానికులు సహ ఐడి పార్టీ కానిస్టేబుల్ అచటకు చేరుకుని దొంగని పట్టుకొని దేహశుద్ధి చేశారు. హుటాహుటిన కత్తిపోట్ల గురైన నరేష్ ని వేంసూరు రోడ్ లో గల ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.గాయపడిన కానిస్టేబుల్ నరేష్ కు తల భాగంలో రెండు లోతైన కత్తి గాయాలు, భూజం ,వీపు పై భాగంలో రెండు కత్తి గాయాలు అయ్యాయి. ప్రస్తుతానికి ఎలాంటి ప్రాణహాని లేదని వైద్యులు తెలిపారు.



దొంగ

## కొత్తగూడెంలో పశు వైద్య శిబిరం



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

స్థానిక కొత్తగూడెం నందు జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. ఇందులో గర్భ కోశ, వివిధ రకాల వ్యాధులతో ఉన్న పశువులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఖనిజలవణాలవాడకంపై అవగాహన కల్పించారు పాడి రైతుల సదస్సు నిర్వహించి వాటిలో అధిక దిగుబడి పాలు సాధించిన గేదెల రైతులు ముగ్గురికి బహుమానాలు అందించారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వాహక అధికారి రూప కుమార్ పాకబండ పశువైద్యుడు క్రాంతి కుమార్ గోపాలమిత్ర సూపర్వైజర్లు రాగిణి శంకరయ్య వెంకటేశ్వరరావు స్థానిక పశు వైద్యురాలు సువర్చలాదేవి కార్యాలయ సబ్ ఆర్డినేట్ కోపూరి ప్రమీలరాణి గోపాలమిత్రలు పేర బోయిన రామకృష్ణ, వీరస్వామి వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పాల్గొన్నారు

# ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ హామీల అమలు..





**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-ఖమ్మం జిల్లాలో ఒక ఎకరం కూడా ఎండి పోవద్దు**

**-రాబోయే వారం రోజులలో రైతు భరోసా, సన్న వడ్ల బోనస్ నిధులు జమ**

**-11 కోట్లతో అమ్మగూడెం లింకు రోడ్ల నిర్మాణానికి చర్యలు**

**-నేలకొండపల్లి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో/నేలకొండపల్లి, సూర్య మేజర్ న్యూస్ మార్చి -11:**

రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ ప్రజలకు ఇచ్చిన ఒక్కో హామీని అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, నేలకొండపల్లి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసారు.మంత్రి మండలంలోని అనాసాగర్ లో ఎం.జి.ఎం.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు 18.50 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, నాచేపల్లిలో 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అమ్మగూడెం 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రాజేశ్వరపురంలో 30 లక్షలతో పూర్తి చేసిన సీసీ రోడ్ల నిర్మాణాలను, చెరువు మాదారం రాజారాం పేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సహకార సంఘం పెట్రోల్ బంకును, చెరువు మాధారంలో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులు 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.సదాశివాపురం ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లకు, చెరువు మధారంలో ఎస్సీ కాలనీలో సి.ఆర్.ఆర్. నిధులు 20 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనుల నిర్మాణం జరిగిన వెంటనే వివరాలను ఎం.బి. రికార్డులను నమోదు చేసి వివరాలను అప్ డేట్ చేయాలని, నిర్మాణం జరిగిన వాటికి బిల్లుల చెల్లింపులు పూర్తి చేస్తామని తెలిపారు. పంటలకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా నీటి పారుదల శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, జిల్లాలో ఎక్కడా ఒక ఎకరం ఎండిపోవద్దని, చివరి ఆయకట్టు వరకు సాగునీరు తప్పనిసరిగా అందేలా చూడాలని మంత్రి అన్నారు.

సదా శివపురం గ్రామానికి గతంలో ఉపాధి హామీ పథకం క్రింద సిసి రోడ్లు, డ్రైయిన్లు ఇచ్చామని, ప్రస్తుతం మరో 20 లక్షల రూపాయలు మంజూరు చేసామని, బాలసముద్రం కాల్వ రోడ్డు పనులు పది రోజులలో మొదలవుతాయని,









ఎస్సీ కమ్యూనిటీ కోసం ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బడుగు, బలహీన వర్గాలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం ఉంటుందని అన్నారు. గతంలో వైఎస్సార్ హాయంలో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను కట్టుకున్నామని, మొదటి విడత అసలు ఇల్లు లేని వారు కట్టుకోవాలని, ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరంతరాయంగా కొనసాగుతుందని, ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని అన్నారు.రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, మొదటి విడత 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నిరంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కొనసాగుతోందని అన్నారు.నాచేపల్లి గ్రామంలో 30 లక్షలతో మంజూరు చేసుకున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని అన్నారు. మహిళలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు. చెరువు మాధారంలో 20.80 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన ఒక్కొక్క హామీ అమలు చేస్తున్నామని అన్నారు. రాబోయే వారం రోజులలో రైతు భరోసా, బోనస్ నిధులు విడుదల చేస్తామని అన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ విద్యాలయాలు నిర్మిస్తున్నామని అన్నారు. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం వంటి పథకాలను మహిళల కోసం అమలు చేస్తున్నామని అన్నారు.అమ్మగూడెం గ్రామంలో రాబోయే వర్షా కాలం లోపు పెండింగ్ రోడ్డు పనులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. గ్రామం నుంచి 4 లింక్ రోడ్లను సుమారు 11 కోట్లతో మంజూరు చేసి టెండర్లు పిలిచామని, ఈ వేసవి కాలంలోనే ఆ రోడ్డు పనులు పూర్తి చేస్తామని మంత్రి అన్నారు. గ్రామ సభలో ప్రజలు కోరుకున్న లింక్ రోడ్లను మంజూరు చేసుకున్నామని, మార్చి నెలాఖరు లేదా ఏప్రిల్ మొదటి వారంలో ఈ పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు.చెన్నారం గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నాబార్డు నిధులు 21.75 లక్షలతో నిర్మించిన గోదాంను మంత్రి ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ, 300 టన్నుల కేపాసిటి గోదాంను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ అందించామని, వానాకాలం పంటకు 1350 కోట్ల రూపాయల బోనస్ రైతులకు అందించామని, పెండింగ్ లో ఉన్న బోనస్ నిధులను వారం రోజులలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. యాసంగిలో పండించే సన్న వడ్లకు కూడా ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందిస్తుందని అన్నారు.మార్చి నెలాఖరు లోపు సాగు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా నిధులు జమ చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా ఒకే సంవత్సరంలో 21 వేల కోట్ల రైతుల రుణాలు మాఫీ చేశామని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందిస్తామని అన్నారు.రాజేశ్వరపురంలో సంవత్సరంలోగా 50 లక్షలను సీసీ రోడ్ల కోసం ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన ప్రతి హామీని చిత్తశుద్ధితో పూర్తి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వం పిఆర్సి, 5 డిఏ లను వెంటనే విడుదల చెయ్యాలి

## –ట్రైబల్ టీచర్స్ సమస్యలు పరిష్కరించాలి

## –టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.రాములు డిమాండ్

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**

మండలంలోని గాంధీ నగర్ పాఠశాల వద్ద మంగళవారం తెలంగాణ స్టేట్ ట్రైబల్ టీచర్ ఫెడరేషన్(టిఎస్ టిటిఎఫ్)మండల కమిటీ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు నాయక్ టీచర్స్ కు సభ్యత్వాలను అందచేసారు. అనంతరం రాములు మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి నీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేసారు. పిఆర్సి కమిటీ నివేదిక ఇవ్వడానికి సిద్ధంగా ఉందని,కమిటీ నివేదికను తీసుకోవడానికి ప్రభుత్వము సుముఖంగా లేకపోవడం దురదృష్టకరమన్నారు. నిలిచిపోయిన 5 డిఏ లను వెంటనే విడుదల చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు.ట్రైబల్ ఉపాధ్యాయులు ఆర్థికపరమైన ఇబ్బందులను కుంటున్నారని, వారి సమస్య లను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు ప్రభుత్వంలోని భాగమేనని పెద్దలు గ్రహించి వారికి అండగా ఉండాలన్నారు. ప్రభుత్వం వెంటనే పిఆర్సి నివేదికను పరిశీలించి ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన



పిఆర్సి,డిఏ లను వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోత్ రాములు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి బానోత్ శ్రీను నాయక్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భూక్య మోహన్ రాథోడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి సపావత్ బాలకృష్ణ చౌహన్, జిల్లా కార్యదర్శి నేతాజీ, మండల గౌరవ అధ్యక్షులు బాణోత్ కృష్ణా నాయక్, మండల అధ్యక్షులు గుగులోత్ సీతారాములు నాయక్, మండల ప్రధాన కార్యదర్శి ధరావత్ హనుమా జాదవ్,మండల కార్యదర్శి మాలోత్ శంకర్ నాయక్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్‌ను కలిసిన మాల మహానాడు కన్వీనర్ బొజ్జా రమేష్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–**

మాల మహానాడు వ్యవస్థాపకులు, నూతన ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ ను మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ బొజ్జా రమేష్ హైదరాబాదులోని దయాకర్ నివాసంలో మంగళవారం మర్యాదపూర్వ కంగా కలిసి ఎమ్మెల్సీ అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అట్టడుగున ఉన్న మాల సామాజిక వర్గం సంక్షేమం కోసం మాల మహానాడు సంఘాన్ని స్థాపించి మాలల హక్కుల కోసం పోరాడుతూ నేడు ఎమ్మెల్సీ ని దక్కించుకోవడం అద్దంకి దయాకర్ కృషి అని ఆయన అన్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీగా బాధ్యతలు స్వీకరించి ఆయనను నమ్ముకున్న సామాజిక వర్గం సంక్షేమం కోసం బాటలు వేయాలని ఆయన కోరారు..

# వేసవిలో అప్రమత్తంగా ఉండాలి

## – జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి భాస్కర్ నాయక్.., –వైద్యశాలను సందర్శించి రికార్డులను తనిఖీ

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –**

వేసవికాలం దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ సూచించారు. మంగళవారం ఆయన మండల పరిధిలోని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యశాల పరిసరాలు, రికార్డులు, ఔషధాల గది, ఓపి, ల్యాబ్ ను తనిఖీ చేశారు, వైద్యశాలలో అందుతున్న సేవలు గురించి ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పీహెచ్సీ పరిధిలోని ఉప కేంద్రాల వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఫిబ్రవరి 22 నుండి మార్చి 31 వరకు ప్రత్యేక అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించాలని, 30 సంవత్సరాల పైబడిన వారందరికీ ప్రాథమిక స్థాయిలో రక్త పోటు, మధుమేహం పరీక్షలు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించాలన్నారు. వేసవికాలం దృశ్య ఎండలు అధికంగా ఉండటంతో వడదెబ్బ తగలకుండా వృద్ధులు, పిల్లలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన ప్రతి ఒక్కరికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ




చేయాలన్నారు. వైద్య సిబ్బంది అందరూ విధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్సి వైద్యాధికారి ప్రియంక డీపీఎమ్ఓ శ్రీనివాస్ వెంకటేశ్వరరావు వైద్య సిబ్బంది ఎస్తర్ రాణి, ప్రకాష్ రావు హారిక, హేమలత, ప్రసాద్, ఏఎన్ఎంలు సుశీల, ప్రేమలత, పుష్పరాజ్యం, భవాని, జయలక్ష్మి, జ్యోతి, పాల్గొన్నారు.

# ఏదులాపురం మున్సిపాలిటీ ఇన్స్టాగ్రామ్ పేజీ ఆవిష్కరణ

## – బటన్ నొక్కి ప్రారంభించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్

**ఖమ్మం రూరల్ సూర్య న్యూస్ :**



మండలంలోని వరంగల్ క్రాస్ రోడ్డుకు చెందిన అక్రమ్ (చోటు) అనే యువకుడు మన ఏదులాపురం మున్సిపాలిటీ ఇన్స్టాగ్రామ్ పేజీని రూపొందించాడు. దీనిని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఎదులాపురం క్రాస్ రోడ్డు వద్ద గల జివిఆర్ ఫంక్షన్ హాల్లో బటన్ నొక్కి మంగళవారం ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతనంగా ఏర్పాటైన మున్సిపాలిటీ కి సంబంధించిన విషయాల కోసం ఇన్స్టాగ్రామ్ పేజీని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఆండ్రాయిడ్ ఫోన్ కలిగిన ప్రతి ఒక్కరు మన ఎదులాపురం మున్సిపాలిటీ పేజిని ఫాలో అవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జాతీయ సమితి సభ్యులు ఓరుగంటి శేషగిరి, సిపిఐ నాయకులు వెంపటి రాము, బుద్ధి నాగేశ్వరరావు, బుద్ధి రాధాకృష్ణ , బుద్ధి అప్పారావు, ఏఐవైఎఫ్ యువజన సంఘం సభ్యులు మిరియాల నరుణ్ తేజ్, అక్కినపల్లి దేవయ్య, మేళ్లచెరువు నరేష్, రెబ్బగొండ్ల గోపి , కొక్కు రిత్విక్ తదితరులు పాల్గొన్నారు.



# కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్‌ను పరామర్శించిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

కత్తి పోట్లకు గురై చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ మల్లెల నరేష్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పరామర్శించారు.మంగళవారం నగరంలోని ఆరోగ్య హాస్పిటల్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ చికిత్స పొందుతున్న కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితులపై వైద్యులతో మాట్లాడారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం



చెప్పారు. స్దానిక పోలీసులు అందుబాటులో వుండాలని ఆదేశిం చారు. విధినిర్వహణలో భాగంగా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు చెందిన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్ సోమవారం రాత్రి సత్తుపల్లి బస్టాండులో అంతర్రాష్ట్ర దొంగను పట్టుకునే ప్రయత్నం చేయటంతో కానిస్టేబుల్ పై కత్తితో దాడి చేసిన ఘటన చోటుచేసుకుంది. ఈనేపథ్యంలో వెంటనే స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు.. అనంతరం మెరుగైన చికిత్స కోసం ఖమ్మం తరలించారు..

# ఈనెల 14వ తేదీ నుండి మొద్దులగూడెం ఏకులు పోతమ్మ తిరునాళ్లు

## –ఆలయ చైర్మన్ దొడ్డా భాస్కరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –**

ఈనెల 14వ తేదీ నుండి 16వ తేదీ వరకు మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామంలో ఉన్న ఏకుల పోతమ్మ తల్లి తిరునాళ్ళు నిర్వహించబడతాయని ఏ కుల పోతమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డా భాస్కరరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆయన తెలిపారు. ఈ దిశలోనే పూజా కార్యక్రమాలతో పాటు ప్రతిరోజు పాలు సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమాలు నిర్వహించబడతాయని అన్నారు. ఈ తిరునాల మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొనవలసిందిగా కోరారు.

# బొగ్గు, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో పరస్పర సహకారం

## ఎన్ ఎం డీ సీ, సింగరేణి నిర్ణయం




**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** బొగ్గు రంగంలో సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి దేశ అవసరాల దృష్ట్యా క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లోకి అడుగు పెట్టాలని కృత నిశ్చయంతో ఉందని, ఈ నేపథ్యంలో గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) తో కలిసి నడిచేందుకు సంసిద్ధంగా ఉన్నామని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం సింగరేణి డైరెక్టర్లు, ఉన్నతాధికారులతో కలిసి ఎన్ ఎం డీ సీ సీఎండీ అమితావ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విదేశాల్లో క్రిటికల్ మినరల్స్, ఇతర ఖనిజాల మైనింగ్ లో అపార అనుభవం ఉన్న ఎన్ ఎం డీ సీ సహకారం తమకు ఎంతగానో దోహదపడుతుందని సీఎండీ ఎన్.బలరామ్ అభిప్రాయ పడ్డారు. క్రిటికల్ మినరల్స్ మైనింగ్ లో మేథో విజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ- హైదరాబాద్ తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి సాంకేతికత, మానవ వనరులపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో చేపడుతున్న సింగరేణి వ్యాపార విస్తరణ చర్యలను వివరించారు. ఎన్ ఎం డీ సీ సీఎండీ అమితావ ముఖర్జీ మాట్లాడుతూ దేశ ఇంధన అవసరాలు తీర్చడంలో సింగరేణి, ఖనిజ వనరులను జాతికి అందించేందుకు ఎన్ ఎం డీ సీలు దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నాయన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణికి సహకరించేందుకు ఎప్పుడూ సంసిద్ధంగా ఉంటామన్నారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణి ని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. అలాగే జార?ండ్ లో తమకు దక్కిన బొగ్గు బ్లాక్ లోనూ అవసరమైతే సింగరేణి సహకారం తీసుకుంటామన్నారు. పరస్పర సహకారంతో ముందుకు వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నామన్నారు.ఈ సమావేశంలో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్లు విశ్వనాథ సురేశ్ (కమర్షియల్),వినయ్ కుమార్ (టెక్నికల్) , జయ్ దీప్ దాస్ గుప్తా (ప్రొడక్షన్) ప్రియదర్శిని గడ్డం(పర్సనల్), సింగరేణి డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ(ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(పి అండ్ పి), ఈడీ(కో ల్ మూమెంట్) ఎస్డీ ఎం సుభానీ, జీఎం(ఫైనాన్స్) సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలిపిన కార్మికులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ ఇల్లందు బంగ్లోస్ కాంట్రాక్ట్ కార్మికులకు టిఫిన్ సౌకర్యం కల్పించాలని, డిస్ట్రిబ్యూషన్ వద్ద కనీస సౌకర్యాలను కల్పించాలని తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ -ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలిపారు. మంగళవారం బంగ్లోస్ డిస్ట్రిబ్యూషన్ పాయింట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టాఫర్ లు మాట్లాడుతూ సింగరేణి కొత్తగూడెం డైరెక్టర్స్ బంగ్లా వద్ద పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు సింగరేణి యాజమాన్యం కనీస సౌకర్యాలులో భాగంగా ప్రతిరోజు ఉదయం టిఫిన్ సౌకర్యం కల్పించాలని, బాత్రూంలు,వెహికల్ స్టాండు,డిస్ట్రిబ్యూషన్ పాయింట్ కి షెల్టరు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సుదూర ప్రాంతాల నుండి పనులు చేయడానికి విచ్చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు డిస్ట్రిబ్యూషన్ పాయింట్ లో సరైన సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా కార్మికులు ఎక్కువ మంది ఉన్నారని తెలిపారు.వారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని సింగరేణి సివిల్ అధికారులు తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జి రంజిత్,ఏ రాజు, చుక్కయ్య, కళ్యాణ్, కృష్ణమూర్తి, మణెమ్మ, ఆదిలక్ష్మి,సుజాత,సుశీల తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

## పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భయ. అభిమన్య ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు.టేకులపల్లి ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం లో ఏర్పాటుచేసిన బయ్య అభిమన్యు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న రూ 6500 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలనిప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, జిల్లాలో అద్దెభవనాలలో నిర్వహిస్తున్న ,వసతి గృహాలకు సొంత భవనం నిర్మించాలని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం ,సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని, డైట్ చార్జీలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ఆశ్రమ పాఠశాలలో, ఇతర వసతి గృహాలలో సక్రమంగా మెనూ అమలు అయ్యేలా, అధికారులు పర్యవేక్షణ పెరిగేలా చర్యలు తీసుకోవాలని,పదవ తరగతి విద్యార్థులకు నాణ్యమైన అల్ప ఆహారం అందించాలని, ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు, కళాశాలలో ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ నియంత్రించాలని, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వెంకటేష్, కరుణాకర్ ,కుమార్ ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల 2025- 2026 సంవత్సరపు నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా మానాల శ్రవణ్ కుమార్,ప్రధాన కార్యదర్శిగా మానాల ఉపేందర్, కోశాధికారిగా గౌరిశెట్టి శరత్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ మాజీ అధ్యక్షులు మానాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సీనియర్ నాయకులు మానాల నారాయమూర్తి చేతుల మీదుగా నూతన అధ్యక్షుడికి బ్యానర్, ప్రెసిడెంట్ కాలర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవి క్లబ్ గ్రీన్ ఫీల్డ్స్ గుండాల సభ్యులు పాల్గొన్నారు.నూతన కార్యవర్గానికి వాసవి క్లబ్ గవర్నర్ కొత్త వెంకటేశ్వర్లు గుండాల మండలంలోని రాజకీయ పార్టీ నాయకులు, సేవా సంఘాలు అభినందనలు తెలిపారు.

# జిల్లాకే తలమానికం ఆర్.జే.ఎమ్ జట్టు

## ఫైనల్‌లో విజేతగా నిలిచిన ఆర్.జే.ఎమ్ జట్టు

## ఒలింపిక్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి,జే.బీ.పీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాకే తలమానికంగా రాజేందర్ మెమోరియల్ యూత్(ఆర్. జే.ఎమ్) ఉందని జిల్లా ఒలింపిక్స్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్, జే.బీ.పీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు యెర్రా కామేష్ లు అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో గత 15 రోజులుగా జరుగుతున్న భద్రాద్రి కొత్తగూడెం ప్రీమియం లీగ్ (బి.కే.పి.ఎల్) క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ఫైనల్ తో ముగిసింది.ఫైనల్ మ్యాచ్ లో ఫ్రెండ్స్ లెవల్ జట్టు నిర్ణీత 10 ఓవర్లలో 89 పరుగులు సాధించి 90 పరుగుల విజయ లక్ష్యాన్ని ఆర్.జే.ఎమ్ జట్టుపై ఉంచింది తర్వాత బ్యాటింగ్ చేసిన ఆర్.జే.ఎమ్. జట్టులోని మధు,ప్రభు చూడచక్కని షాట్లతో స్కోర్ వేగాన్ని పెంచారు. సాయి, చందు సిక్సర్ లతో విరుచుకుపడడంతో విజయ లక్ష్యం సునాయాసం అయింది.ఫైనల్ లో గెలుపొందిన ఆర్.జే.ఎమ్ జట్టు సభ్యులకు ఒలంపిక్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి,జే.బీ.పీ పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు



కప్పును అందజేశారు.మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు 2 ఓవర్లు వేసి 3 పరుగులు మాత్రమే ఇచ్చి 4 వికెట్లు తీసిన కుమార్ అందుకున్నాడు. ఈ సంధర్భంగా కామేష్, యుగంధర్ లు మాట్లాడుతూ రాష్ట్ర నలుమూలల జరుగుతున్న క్రికెట్ పోటీల్లో ఆర్.జే.ఎమ్. జట్టు పాల్గొంటూ విజయాలను తన ఖాతాలో వేసుకోవడం అభినందనీయమన్నారు,క్రికెట్ జట్టులో 11మంది క్రీడాకారులు సమిష్టిగా అడినప్పుడే అవతలి జట్టును ఓడించి విజయం సాధిస్తారని అన్నారు. గత15 రోజులుగా నిర్విరామంగా పోటీలు జరుగగా ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా తోడ్పాటు అందించిన అన్ని జట్లకు,టోర్నమెంట్ నిర్వాహకులు హరీష్ కు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఒలింపిక్స్ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్వరరావు,బండి భాస్కర్,మండల శీను, లింగేష్, పొన్నం అజయ్, శివ, కిరణ్,మేకల శేఖర్,వినయ్,సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు..

## విలేకరుల సమావేశంలో రైతులు

**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలోని గట్టు మల్లలో తమ వ్యవసాయం భూముల్లో వ్యవసాయానికి నీరు వినియోగించడానికి బోరు ఎపిస్తే.. ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు వచ్చి వేసిన బోర్లులో రాళ్లు వేసి మాపై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు హరి, నరేష్ లు పేర్కొన్నారు. మంగళవారం లక్ష్మీదేవి పల్లి లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సంఘటనపై గత నెలలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఇప్పటివరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయంగా మా భూముల్లో వచ్చి ఇబ్బందులు పెడుతున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ విషయం పై ఎస్సీ ఎస్టీ కమిషన్ కి ఫిర్యాదు చేయనున్నట్లు వారు తెలిపారు.



# అంగన్వాడి కేంద్రాలకు ఒక్కపూట బడులు అమలుచేయాలి

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ డిడబ్ల్యు ఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి అంగన్వాడి జిల్లా కార్యదర్శి జి పద్మ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం అంగన్వాడీ కేంద్రాలకు అతి తక్కువ చిన్న వయసున్న పిల్లలు ఉంటారని పై గా అంగన్వాడీ కేంద్రంలో ఎటువంటి మౌలిక వసతులు లేవు కరెంటు సౌకర్యం లేదు ఫ్యాన్లు లేవు ఈ నేపథ్యంలో పిల్లలు ఎండల తీవ్రతను తట్టుకోలేరని అందుకే వారికి తక్షణమే ఒక్క పూట బడులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు ఈ నెల 15 తారీకు నుండి ఒక పూట బడులు నిర్వహించాలని చెప్పడం జరిగిందని అదే సందర్భంలో అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలు అతి తక్కువ వయసున్న పిల్లలు ఎందుకు ఒక్క పూట బడులు మంజూరు చేయట్లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బొగ్గు గనుల ప్రాంతం ఎండల తీవ్రత ఈ జిల్లాలో ఎక్కువగా ఉంటుందని ఇప్పటికే ఎండలు విపరీతంగా కొడుతున్నాయని పిల్లల పేరెంట్స్ ఎండలు బాగా ఉన్నాయని పిల్లలకి పంపించడం ఇబ్బంది సౌకర్యాలు మీకేంద్రాల్లో లేవని పిల్లలు తల్లిదండ్రులు అడుగుతున్నటువంటి పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి అంగన్వాడి కేంద్రాలకు ఒక్క పూట బడులు మంజూరు చేయాలని అంగన్వాడీ కేంద్రాలకు మౌలిక వసతులు



కల్పించాలని అన్నారు.అంగన్వాడీలకు సమ్మె కాలం ఆమీలను అమలు చేయాలని ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న రూ 18వేలు ఇవ్వాలని బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఐసీడీఎస్ కు బడ్జెట్ పెంచాలని కనీస వేతనాలు రూ 26,వేలు ఇవ్వాలని ఇతర సమస్యల పరిష్కారం కోసం ఈ నెల మార్చి 17 .18 రెండు రోజులు కలెక్టర్ ఆఫీస్ ముందు నిరసన దీక్షలు చేపడుతున్నామని ఐసిడిఎస్ డి డబ్ల్యు ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ రెండు రోజులు జరిగే నిరసన దీక్షలో జిల్లా వ్యాప్తంగా ఉన్న అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు అప్ గ్రేడ్ టీచర్స్ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కే. సత్య, అంగన్వాడి జిల్లా అధ్యక్షులు ఈ వెంకటమ్మ, అంగన్వాడి జిల్లా ఆఫీస్ బేరెర్స్ మరియ, భానుశ్రీ, హేమలత, రాజ్యలక్ష్మి, అచ్చమ్మ, సావిత్రి, రమ్య, శేషికల, పద్మ, కనక, తదితరులు పాల్గొన్నారు.

## ఓసి ముస్లింలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలి

### శాసన సభలో ప్రజాప్రతినిధులు చర్చించాలి

### మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ యాకూబ్ పాషా

**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఓసీ ముస్లింలను బీసీ-ఈ జాబితాలో చేర్చాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండి. యాకూబ్ పాషా మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్, డిసెంబర్ లలో రాష్ట్ర ప్రణాళికా విభాగం



ఆధ్వర్యంలో నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో 8, 80, 424(2.48 శాతం) ఓసీ ముస్లింలుగా గుర్తించటం జరిగిందని, ఈ ముస్లింలలో సయ్యద్, పఠాన్ లతో పాటు మరో 14 ఉపకులాలకు చెందిన వారున్నారని, వీరిలో దాదాపు 80 శాతం మంది ఆర్థికంగా, విద్యాపరంగా వెనుకబడి ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్లకు దూరమవుతున్నారని, ఈ వర్గాలలో ఉన్న అత్యంత పేద ముస్లింలను గుర్తించి బీసీ-ఈ లో స్థానం కల్పించే విధంగా నేటి నుంచి ప్రారంభం కానున్న శాసన సభ సమావేశాలలో ప్రజాప్రతినిధులందరూ చర్చించాలని కోరారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన వనమా రాఘవేందర్



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వనమా రాఘవేందర్ మంగళవారం విస్తృతంగా పర్యటించి పలువురి కుటుంబాలను పరామర్శించారు. దీనిలో భాగంగా పాల్వంచ మండలంలోని మొండికట్ట గ్రామంలో వనమా కుటుంబానికి ఎంతో ఆత్మీయుడు పాల్వంచ సొసైటీ మెంబర్ చెల్లా వెంకన్న ఇటీవల అకస్మాత్తుగా మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేసారు. కోడిపుంజుల వాగు గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాదునాయక్ గృహాన్ని సందర్శించి యోగక్షేమలో అడిగి తెలుసుకున్నారు. పాల్వంచలోని సీతారాం పట్టణానికి చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ నామ మల్లయ్య కుమారుడు, బిఆర్ఎస్ యువజన నాయకుడు నామ నవీన్ తండ్రి నామ వెంకటేశ్వర్లు అనారోగ్యానికి గురికావడంతో వారి కుటుంబాన్ని సందర్శించి వారికి ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది. పాల్వంచ మండలంలోని దంతల బోరు గ్రామం లో సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పోలేబోయిన కన్నయ్య, పోలేబోయిన ముత్తయ్య, పోలేబోయిన ఎల్లయ్య , మాజీ ఎంపీటీసీ పోలెబోయిన వీర్రాజు కుటుంబాన్ని సందర్శించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. దంతల బోరు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు గ్రంధి రంగారావు నాగమణి కుమారుడు గ్రంధి వినయ్ పెళ్లి





సందర్భంగా ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు. పాల్వంచ మండలంలోని బంద్రుగొండ గ్రామానికి చెందిన నిమ్మల ప్రసాదు ఇటీవల కరెంట్ షాక్ తో అకస్మాత్తుగా చనిపోయిన సందర్భంగా వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులకు ప్రాకాడ సంతాపం సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వనమా రాఘవ వెంట బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనగాల బాలకృష్ణ, డిష్ నాయుడు, బిఆర్ఎస్ పాల్వంచ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి, పాల్వంచ మాజీ ఎంపీపీ మడవి సరస్వతి, పాల్వంచ పట్టణ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, ఆర్ కే, బిఆర్ ఎస్ వి పాల్వంచ పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బిఆర్ఎస్ పాల్వంచ జనరల్ సెక్రెటరీ నారకట్ల రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ వీర్రాజులి, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి చెక్కు అందజేత



**కరకగూడెం. సూర్య (మేజర్ న్యూస్) -** 108 అంబులెన్స్ లో ఈ.ఎం.టి గా పనిచేస్తూ డిసెంబర్ 13 న దోమల ప్రణయ్ మరణించడం జరిగింది. తెలంగాణ 108 స్టేట్ హెడ్ ఆపరేషన్స్ ఎంఎ ఖాలీద్ తెలిపిన వివరాల ప్రకారం విధి నిర్వహణలో భాగంగా ఏ ఉద్యోగస్తుడైన ప్రాణాలు కోల్పోతే వారికి ఈ.ఎం.ఆర్.ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ నుండి బాధిత కుటుంబాలకు కంపెనీ నుంచి 5 లక్షల రూపాయలను ఇస్తుందని అన్నారు ఈ అమౌంట్ ను ఉద్యోగస్తుల నామినీకి అందజేస్తామని తెలిపారు. ఇటీవల కాలంలో మరణించిన 108 ఈ.ఎం.టి గా పనిచేసిన దోమల ప్రణయ్ కుటుంబానికి అండగా నిలిచి ఈ అమౌంట్ కు సంబంధించిన చెక్కును స్టేట్ హెడ్ ఆపరేషన్స్ ఎంఎ ఖాలీద్, హెచ్ ఆర్ హెడ్ కిరణ్ కిషోర్ సంస్థ ముఖ్య కార్యాలయంలో దోమల ప్రణయ్ కుటుంబ సభ్యులకు రూ 5 లక్షల చెక్కును అందజేయడం జరిగింది. కంపెనీ వారికి దోమల ప్రణయ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులందరికీ స్టేషనరీ బహుకరణ



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి జి మంజుల ఆధ్వర్యంలో మండల అగ్రికల్చర్ ఆఫీసర్ చటర్జీ మండలంలోని ఐదు ఉన్నత పాఠశాలలు జిల్లా పరిషత్ పాఠశాలలో కరకగూడెం18, అనంతారం 9, బట్టుపల్లి 8, కస్తూరిబా బాలికల విద్యాలయం 53, ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాల 41 మొత్తం విద్యార్థులు 129 కి 10వ తరగతి విద్యార్థులకు స్టేషనరీ సంబంధించిన ప్యాడ్ , కంబాక్స్, పెన్నులు విద్యార్థులకు బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ ఏఈఓ ప్రశాంత్, అనిల్ ,ఉపాధ్యాయల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న జిల్లా సీనియర్ మెన్ హాకీ ఎంపికలు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 13 న స్థానిక రామచంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో సీనియర్ మెన్ హాకీ జట్టు ఎంపికలు నిర్వహించనున్నట్లు జిల్లా హాకీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బట్టు ప్రేమ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ మెన్ రాష్ట్ర స్థాయి పోటీలు ఈ నెల 16 నుంచి 18 వరకు కరీంనగర్ జిల్లా లోనిహుజూరబాద్ లో జరుగనున్నట్లు , ఈ పోటీల్లో ప్రతిభ కనపరచిన క్రీడాకారులను జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు ఈమంది ఉదయ్ కుమార్ తెలిపారు. ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు తమ వెంట హాకీ ఇండియా గుర్తింపు కార్డు మరియు ఆధార్ కార్డు తప్పక తీసుకుని రావాలని కోరారు.

# సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణకు ఘన సన్మానం




ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) – ఇల్లందు సీనియర్ జర్నలిస్ట్ సర్వా వెంకట సూర్యనారాయణ ను స్థానిక రాజ్ ప్రింటర్స్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజు ప్రింటర్స్ అధినేత సిహెచ్ వినోద్ కుమార్ సూర్యనారాయణ ను శాలువాతో సత్కరించిన అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్ర విశిష్టమైందని, 1984 నుండి సూర్యనారాయణ పత్రికా రంగంలో పనిచేస్తూ వివిధ పత్రికల ద్వార ప్రభుత్వానికి ప్రజలకు మధ్య ఒక వారధిలా వ్యవహరించి ప్రజల అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేశారని అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత ఆయన సూర్యనారాయణ మాట్లాడుతూ పత్రికారంగంలో 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తనను సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందని, 1984లో ఇల్లందు ప్రాంతానికి వచ్చి ఇండియన్ ఎక్స్ ప్రెస్, ఆంధ్రప్రభ దినపత్రికలో పనిచేశానని, ఆ తర్వాత, విజయవాడలో ఇండియన్ ఎక్స్ ప్రెస్ సబ్ ఎడిటర్ గా పనిచేసిన తరువాత తిరిగి ఇల్లందుకు వచ్చారని, ఆ తర్వాత కొంతకాలం ఉదయం దినపత్రికలోను, అనంతరం గార్డియన్ అనే పత్రికలో, అటుపిమ్మట ఖమ్మంలో వార్త టౌన్ రిపోర్టర్ గా పనిచేశానని అన్నారు. ఆనాడు ప్రింట్ మీడియా ప్రజల్లో ఎక్కువగా ఆదరణ ఉండిందని, తనను జర్నలిస్టుగా గుర్తించి సన్మానించిన రాజ్ ప్రింటర్స్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. నేడు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియా ప్రజలకు ఎంతో ఎంతగానో ఉపయోగపడుతున్నాయని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో అత్యంత ప్రాధాన్యతను సంతరించుకొన్న మీడియా రంగానికి రాబోవు కాలంలో కూడా ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాజ్ ప్రింటర్స్ సిబ్బంది బొల్లం వీరన్న, ఇందల్ కుమార్, రాకేష్ కుమార్, గాజుల సునీల్ కుమార్, గాలి మదిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో విద్య

**మారెళ్ళ పాడు ఎత్తిపోతల పథకం 30 వేల ఎకరాలకు సాగునీరు**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయిం వెంకటేశ్వర్లు**



మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)– కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు పేర్కొన్నారు. పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏప్రిల్ నెల 8వ తేదీన పినపాక నియోజక వర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సీల్ స్కూల్ రూ 200 కోట్లతో నిర్మించనున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ అధునాతనమైన టెక్నాలజీ ల్యాబ్, ఈ ప్రపంచం తొ కార్పొరేట్ స్థాయి పోటీ పడేలా ఉన్నత విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 3 నుంచి 12 వ తరగతి వరకు బిసి, ఎస్సి,ఎస్టి , వెనక బడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ప్రభుత్వం మొదటి విడతలో 19 నియోజక వర్గంలో ప్రారంభించారని, ఇప్పుడు 54 నియోజక వర్గాలకు ఈనెల 8 తేదీన రెండవ విడత మంజూరు చేసిందని తెలిపారు. ప్రభుత్వం ఇంత అప్పులో ఉన్న ఉన్నత విద్య అందించడం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యం లో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు.ఆర్టీసీ లో మహిళల కు ఉచిత బస్ ప్రయాణం, రూ 500 కి గ్యాస్ సిలిండర్, రైతులకు ఋణ మాఫి, రైతు భరోసా, ఎకరాకు రూ 12 వేలు రెండు విడతల్లో ఇవ్వడం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలకు రూ 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్లపైలట్ ప్రాజెక్ట్ క్రింద ఎస్సీ, ఎస్టీ లకు రూ 6 లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నారు. మార్చి బడ్జెట్ తర్వాత రెండవ విడత 3,500 మంది లబ్ధిదారులకు ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ లో భాగంగా 4 హామీలు నెరవేర్చి నట్లు తెలిపారు. మిగిలిన రెండు హామీలను త్వరలో నెరవేరుస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.మే నెల కల్లా మారెళ్ల పాడు ప్రాజెక్ట్ పూర్తి చేసి రెండు పంటలకు సాగునీరు అందిస్తామన్నారు. బుర్గంపాడు అశ్వా పురం మండలకు 30, వేల ఎకరాలకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణిసేవా సమితి ఆధ్వర్యం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కొత్తగూడెం కేసిఓఏ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథి గా డి.హరిణి సత్యనారాయణ రావు, విశిష్ట అతిథి గా డివై.సిఎంఓ, మెయిన్ హాస్పిటల్ జి.సునీల పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సృష్టి లో స్త్రీ శక్తిని మించినది ఏమి లేదు అని, మహిళలు స్వయంకృషితో ఎదిగి కుటుంబ పోషణలో, పిల్లల అభివృద్ధిలో తమ వంతు కృషి చేయాలని కోరారు. మహిళా సాధికారతకు కృషి చేయాలని అభివర్ణించారు. ఉద్యోగం చేసే మహిళల కంటే గృహిణిగా రాణించే మహిళలు మరింత గొప్ప అని తెలిపారు. సింగరేణి గృహిణులతో పాటు పరిసర ప్రాంత నిరుద్యోగ మహిళలకు కూడా ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశం తో సింగరేణి సంస్థ కంపెనీ వ్యాప్తంగా సింగరేణి సేవా సమితి ద్వారా ఎన్నోవృత్తి విద్యాకోర్స్ లను నిర్వహిస్తున్నదని, ఈ వృత్తి శిక్షణ కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథి డి.హరిణి సత్యనారాయణ రావు, జి.సునీల లను సేవా సభ్యులు ఘనముగా సన్మానించారు. అనంతరం సింగరేణి సేవా సమితి మహిళలు సాంస్కృతిక,నృత్య ప్రదర్శనలతో అందరినీ అలరించారు. సేవా సభ్యులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పిఓ టి.శ్రీనివాస రావు, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, సేవా సెక్రటరీ పి.సుజాత, సేవ కొ–ఆర్డినేటర్స్ మునిలా, పుష్ప లత, రమాదేవి, హిమ బిందు, అరుణ, స్వర్ణ లత, సుజాత, యాకుబీ,కే.దీప, కోర్సు అధ్యాపకులు, సేవా సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీపై సింపోజియం






కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాలరీస్ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రెటరీ గుండా శ్రీనివాస్ , కరస్పాండెంట్ కే. సునీల్ కుమార్ ల పర్యవేక్షణలో సైబర్ సెక్యూరిటీ అనే అంశం పై సింపోజియం జరిగినది. ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింత శారద ఆధ్వర్యంలో కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్. ఎ. దేవకి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి.రామ్ కుమార్, జనరల్ మేనేజర్, ఐటీ , ఎస్ సి సి ఎల్ ,గౌరవ అతిథిగా,రిసోర్స్ పర్సన్ గా డిప్యూటీ జనరల్ మేనేజర్, ఐటీ ఎం. శ్రీనివాస్ రావు హాజరైయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింత శారద మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానంలో, ముఖ్యంగా సైబర్ స్పేస్ రంగంలో వేగవంతమైన మార్పులు అభివృద్ధి, అవకాశాలు, జ్ఞానం కొత్త శకానికి నాంది పలికాయన్నారు. అయితే, ఇంటర్నెట్ వేగంగా విస్తరించడం, మొబైల్ సమాచారం వేగంగా వ్యాప్తి చెందడం, సామాజిక మాధ్యమాల వినియోగం పెరగడం కూడా నేరాలు పెరగడానికి కారణమవుతున్నాయి. సైబర్ యుగంలో సమాచార భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని వ్యక్తిగత గోప్యత ని గౌరవించిన నాడే సైబర్ దాడులు తగ్గే అవకాశం ఉందని వివరించారు. ఈ సందర్భంగా ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ సైబర్ నేరాలను అరికట్టాలంటే స్ట్రాంగ్ పాస్ వర్డ్ నీ కలిగి ఉండటం తో పాటు తెలియని మెయిల్స్ నుంచి వచ్చేటువంటి లింక్స్ ను ఓపెన్ చేయవద్దని అనుమానాస్పదమైనటువంటి మెయిల్స్ వచ్చినప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు. మహిళలు మరియు బాలికలు, సైబర్ దాడులకు ఎక్కువ ప్రమాదం కలిగి ఉంటారని, ప్రపంచవ్యాప్తంగా మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది మహిళలు ఆన్లైన్లో వేధింపులను అనుభవించారని, మరియు ఈ సంఖ్య యువతులలో దాదాపు 50% వరకు పెరుగుతుందని విద్యార్థులైనా మీరు చాలా అప్రమతంగా ఉండాలని తెలియచేశారు. అనంతరం ముఖ్యఅతిథి జి.రామ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సైబర్ నేరాలు ఎన్ని రకాలుగా జరుగుతున్నాయో వివరిస్తూ సైబర్ నేరస్తులు వృద్ధులను మహిళలను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ పథకాల పేరుతో మోసగిస్తున్నారని వివరిస్తూ పలు రకాలైనటువంటి సైబర్ నేరాల గురించి వివరిస్తూ సైబర్ నేరాల నుంచి తప్పించుకోవాలంటే నగదు లావాదేవీలను బ్యాంకు ద్వారానే నిర్వహించుకోవాలనికెవైసీ లాంటివి వ్యక్తిగతంగానే అప్డేట్ చేసుకోవాలని అనుమానాస్పద లింక్స్ ను క్లిక్ చేయవద్దని వివరించారు. ఈ కార్యక్రమం లో కంప్యూటర్ సైన్స్ విభాగ అధ్యాపకులు పి.విశాలిని, కే.స్వరూప రాణి, జి.విజయ, సిహెచ్.విమల, డా.షాహీన్ లాయక్ ఇతర విభాగ అధ్యాపకులు డాక్టర్. జి. శైలజ, వి.రజని, ఎం. శైలజ, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 12 మార్చి 2025

# సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలి

**- ఎమ్మెల్యే రాగమయి దయానంద్‌కి వినతిపత్రం అందజేసిన.**
**- ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టియుసిఐ అనుబంధం**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** మంగళ వారం సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్ కి వినతి పత్రం అందజేసిన, యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్. అనంతరం ఎమ్మెల్యే కి వివరిస్తూ, సింగరేణిలో 11 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదు అని సింగరేణిలో ఒక పర్మినెంట్ కార్మికుడుకు ఇచ్చే జీతంతో పదిమంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని సింగరేణిలో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు 56 డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్నారని ఈ కార్మికులకు తక్కువ జీతాలు ఇవ్వడం వల్లనే సింగరేణి లాభాలు వస్తున్నాయని అన్నారు. ఈ లాభాలకు కారకులైన కాంట్రాక్టు కార్మికులకు పచ్చడి మెతుకులు దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఒకే కుటుంబం ఒకే గమ్యం ఒకే లక్ష్యం పెద్దపెద్ద నినాదాలు ఇస్తున్న సింగరేణి కాంటాక్ట్ కార్మికుల విషయంలో సింగరేణి నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు.గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు కాంట్రాక్టు కార్మికులకు 30% ఫిట్మెంట్ ఇచ్చిందన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు ఇది వర్తించలేదన్నారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి జీతాలు పెంచుతానని మేనిఫెస్టోలో పెట్టారని అన్నా రు. 14 నెలలు దాటిన కార్మికుల వేతనాలు పెంచకపోవడం బాధా కరమైన అన్నారు. ఈనెల 12 నుండి జరగబోయే అసెంబ్లీ సమావే శాలలో కార్మికుల జీతాలు పెంచే విధంగా కోల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యేలు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవాలని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు.

# వైరా మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలి

**-జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి, ఇండ్లు నిర్మించాలి**
**-వైరా మున్సిపాలిటీ వద్ద ధర్నాను జయప్రదం చేయండి**
**-సిపిఐ(ఎం) నేతలు భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు**



**వైరాసూర్యమేజర్ న్యూస్:-** వైరా మున్సిపాలిటీలో పెరిగిన ఇంటి పన్నుల భారం తగ్గించాలని, జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి. ఇండ్లను నిర్మించాలి. వైరా నియోజకవర్గం కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై వైరా మున్సిపాలిటీ వద్ద నేడు చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ మంగళవారం వైరా మేయిన్ రోడ్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు మాట్లాడుతూ కేరళ తరహాలో పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేయాలని, ఇంటి పన్నులు తగ్గించాలని, డంపింగ్ యార్డ్, రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని, రెషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అన్నారు. చాలి చాలని వేతనాలతో పనిచేస్తూ నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టులను గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలతో మభ్యపెట్టి మోసం చెస్తున్నాయని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తదితర సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ధర్నాలో పార్టీ శ్రేణులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు గుడిమెట్ల రజిత, గుడిమెట్ల మోహన్ రావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్ పాషా, పైడిపల్లి సాంబశివరావు, రేగళ్ళ మంగయ్య, హరి వేంకటేశ్వరరావు, మాడపాటి మల్లికార్జున్, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా చిన్నారులకు సదరం వస్తుంది

**-డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్‌గౌడ్**
**-సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు మందులు పంపిణీ**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)**
ఎన్నో ఏళ్ళుగా తలసేమియా, సికెల్ సెల్ చిన్నారులు ఎదురు చూస్తున్న సదరం సర్టిఫికెట్ త్వరలోనే జారీ కానుందని డీసీహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. మంగళవారం ఖమ్మంలోని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయం వద్ద తలసేమియా చిన్నారులకు ఉచిత మందులను పంపిణీ చేసి, సింగిల్ పేరెంట్‌గా ఉండి చిన్నారులను కాపాడుకుంటున్న మహిళలను ఘనంగా సత్కరించారు. సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ రాజశేఖర్‌గౌడ్ పాల్గొని చిన్నారులకు మందులు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వం 20216 ఏడాదిలో 19 జబ్బులకు సదరం సర్టిఫికెట్ జారీ చేసేదుకు 2016 ఏడాదిలో జీవో నెంబర్ 5ను తీసుకొచ్చిందని, ఆ జీవో నాటి నుండి అమలులోకి రాలేదన్నారు. తాజాగా జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ చొరవతో తలసేమియా, సికిల్‌సెల్ జబ్బులకు సదరం సర్టిఫికట్ జారీ అయేలా ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సదరం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిన 19 జబ్బుల్లో తలసేమియా, సికిల్‌సెల్ వ్యాధి కూడా ఉందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టర్‌ను కలిసి తలసేమియా, సికిల్‌సెల్ చిన్నారులందరికి ఒకేసారి సర్టిఫికెట్లు జారీ అయేలా కోరదామని అన్నారు. ఈ సర్టిఫికెట్ వస్తే చిన్నారుల కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ఈ సర్టిఫికెట్లు కోసం చిన్నారులతో దరఖాస్తులు చేయించాలని సూచించారు. తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులను తల్లిదండ్రులు లేకపోయినా నాయనమ్మలు, అమ్మమ్మలు, తండ్రి లేకపోయినా తల్లి పోషిస్తూ కంటికి రెప్పలా ఉండి కాపాడుకుంటుండడం అభినందనీయమన్నారు. వీరందరికి సంస్థతో పాటు తాము అండగా నిలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణమూర్తి, జాబిశెట్టి రేణుక, లక్ష్మీదీపా, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, విద్యాక్షేత్ర స్కూల్ కరస్పాండెంట్ భాగ్య, అనురాధ, సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి పావని, ప్రొద్దుటూరి రవిచందర్, ఉదయ్‌భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది - ఎమ్మెల్యే రాగమయి

**- మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయం**
**-రూ. 595.45 లక్షలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు మంజూరు**
**- పెనుబల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన**
**- అన్ని పథకాలు కచ్చితంగా అమలై తీరుతాయి,- ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తూ వడ్డీలను కట్టుకుంటూ సంక్షేమ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే మట్టా రాగమయి తెలిపారు. పెనుబల్లి మండలంలోని రామచంద్రపురం 86.95 లక్షలు, బ్రహ్మాలకుంట రూ. 86 లక్షలు, గంగదేవిపాడు రూ. 1.76 లక్షలు, పాత అగ్రహారం రూ. 100 లక్షలు, సూరయ్య బంజర తండా రూ. 146.50 లక్షలు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో మండలంలో రూ.595. 45 లక్షలు తో అభివృద్ధి కార్యక్రమాలకు మంగళవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంతర్జాతీ య మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు పెద్దపీట వేశారని అన్నారు. అదానీలు అంబానీ టాటా బిర్లాలే కాకుండా అవకాశం ఇస్తే సాధారణ మహిళలు కూడా వ్యాపారాల్లో రాణిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకు ఆ అవకాశాన్ని కల్పిస్తున్నారని అన్నారు. డ్వాక్రా గ్రూపు మహిళలకు అనేక పథకాలను ప్రవేశపెడుతుందని ప్రతి మహిళ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు ఆర్థిక శక్తిగా అవతరిస్తే సమాజం వృద్ధి చెందుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇల్లు, రూ. 500 గ్యాస్, ఉచిత కరెంటు, ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, రైతన్నలకు పంట బోనస్ రుణమాఫీ రైతు భరోసా ఇందిరమ్మ భరోసా పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పకుండా అమలు చేసి తీరుతుందని హామీ ఇచ్చారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో గ్రామాల్లో మరింత అభివృద్ధి జరుగుతుందని ఆమె తెలిపారు. ఎస్సీ ఎస్టీ ప్లాన్ నిధులు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో జిల్లా మంత్రులు బట్టి, పొంగులేటి, తుమ్మల, సహకారంతో అభివృద్ధి పరుగులు పెడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయా గ్రామాల స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా గ్రామాల్లోని అన్ని సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని గ్రామాల్లోని సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అన్నపూర్ణ, తాసిల్దార్, సిడిపిఓ, ఎంపీవో ఉపేంద్రయ్య, ఏఈ రమేష్, ఏఎంసీ చైర్మన్ నీరజ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వర్లు, సోమరాజు సితారామారావు, వంకాయలపాటి వెంకటేశ్వర్లు, చీకటి రామారావు, రాజబోయిన కోటేశ్వరావు, కీసర శ్రీనివాస్ రెడ్డి, చీకటి చిన్న నరసింహరావు, పసుమర్తి విశ్వనాద్, పొట్లపల్లి వెంకటేశ్వరావు, అలుగోజు చిన్న స్వామి, షేక్ కరిముల్లా, భానోతు జగన్, మాలోతు రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, గూడూరు మాధవరెడ్డి, బొర్రా కోటేశ్వరావు, కావిటి శ్రీను, వంకాయలపాటి పవన్ కుమార్, బాపిరాజు, నరోత్తమ రెడ్డి, మిట్టపల్లి కిరణ్ కుమార్, దూదిపాళ్ల ప్రసాద్, గోగినేని రమేష్, మేకతోట్టి కాంతయ్య, భూక్యా ప్రసాద్, పాకలపాటి సతీష్, మాలోతు సురేష్ నాయక్, పోతురాజు కిషోర్, మామిళ్ళ సత్యనారాయణ, కర్రి కమలాకర్, శీలం వెంకటేష్ రెడ్డి, దొంతు మాధవరావు, ఆళ్ల రాజా, ఆళ్ల నరేంద్ర, గోదా చెన్నారావు, వేముల కృష్ణయ్య, పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న బ్యాగ్ అప్పగింత..




**ఖమ్మం (సూర్య బ్యూరో):** తేదీ 10.03.2025 న, చింతలపాటి పార్థసారథి ఖమ్మం అనువారు విజయవాడ నుండి ఖమ్మం వస్తుండగా నాగులవంచ వద్ద తన యొక్క బ్యాగు పోగొట్టు కోగా, దానిలో విలువైన ల్యాండ్ డాక్యుమెంట్స్ మరియు ఐఫోన్ ఉన్నది, ఆ బ్యాగు కనకపూడి గోపాల్ సిరిపురం వారికి నాగులవంచ వద్ద దొరకగా, ఆ బ్యాగును మధిర టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ శ్రీ రుత్విక్ సాయి ఐపిఎస్ గారికి అందజేయగా, ఆ బ్యాగు అతనీ వివరాలు తెలుసుకొని, పిలిపించి బ్యాగును అప్పగించడం జరిగినది.

## ఎమ్మెల్యే ని మర్యాదపూర్వకంగా కలిసిన విద్యుత్ ఎస్ ఈ



**కల్లూరు, మార్చి11(సూర్య న్యూస్):** ఖమ్మం జిల్లా నూతన ఎస్.ఇ.గా బాధ్యతలు చేపట్టిన ఇ. శ్రీనివాస చారి,సత్తుపల్లి ఆపరేషన్ డివిజన్ డి.ఇ. ఎల్. రాములుఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ని మంగళవారం మండల పరిధి తూర్పు లోకవరం గ్రామం లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం లోకవరం గ్రామం లోని మిషన్ భగీరథ వాటర్ గ్రిడ్ సబ్ స్టేషన్ ను, ప్లాంట్ ను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఎస్.ఇ మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ముమ్మరంగా విద్యుత్ లైన్ల ఆధునీకరణ పనులు సింగిల్ ఫేజ్ లైన్ల నుండి త్రీ ఫేజ్ లైన్ల గా మార్పు చేయుట, లో వోల్టేజి సమస్యను అధిగమించుటకు విద్యుత్ నియంత్రికల సామర్థ్యం పెంపు, కొత్త విద్యుత్ నియంత్రికల ఏర్పాటు చేయటం పెద్ద ఎత్తున జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమములలో భాగంగా కల్లూరు పట్టణంలో కొత్తగా 100 కె.వి.ఎ. సామర్థ్యం ఉన్న 3 ఫేజు విద్యుత్ నియంత్రికలు, 10 ఏర్పాటు చేయటం జరిగిందని , 1 ఫేజు నుండి 3 ఫేజు లైన్ల గా 10 కి. మీ. మేర మార్చటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమములలో కల్లూరు విద్యుత్ శాఖ ఏ ఈ. వెంకట్ , సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే







**కల్లూరు మార్చి11(సూర్య న్యూస్):** పేదింటి కల నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మండల పరిధి తూర్పు లోకవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని నూతన ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మండలం లో పైలెట్ ప్రాజెక్ట్ గా తూర్పు లోకారం ఎంపిక చేయగా, 57 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా మంగళవారం ఎమ్మెల్యే పాల్గొని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అత్యంత వెనుకబడిన గ్రామపంచాయతీ తూర్పు లోకారం అని గ్రామాన్ని అభివృద్ధి పరచడం కోసమే ప్రాజెక్టుగా ఎంపిక చేశామని, 10 సంవత్సరాలు నిరీక్షణ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం లో పేద ఇంటి కళ నెరవేరుస్తున్న ముఖ్య రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ,జిల్లా మంత్రులు పొంగులేటి కి, తుమ్మల కి గ్రామ ప్రజలందరి తరుపున ధన్యవాదములు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు వున్నా సరే ఒక్కక్కటి గా ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు.200 యూనిట్లు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు కు గ్యాస్ పథకం, రైతన్న పంటకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇల్లు అన్ని హామీలు నెరవేస్తున్నామని.. అర్హత గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతు న్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్



నాయకులకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దీటుగా సమాధానం చెప్పాలని, రానున్న సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. మొదటి విడతలో ఇండ్లు మంజూరు కానీ వారు ఎవరు అధైర్య పడద్దని రెండో విడత మూడో విడతలో అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ,తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, విద్యుత్ ఎస్సీ,ఎన్ ఎస్ పి డి ఈ ఈ రత్నాకర్, ఐసిడిఎస్ సిపిడిఓ నిర్మల జ్యోతి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, స్పెషల్ ఆఫీసర్ ఏసి డిపిఓ రత్తమ్మ, హౌసింగ్ ఏఈ మహమ్మద్ అతార్, మండల నాయకులు ఏనుగురు సత్యంబాబు,ఆళ్ళకుంట నరసింహారావు ,పాపబత్తిని నగేష్, నోటీ కృష్ణారెడ్డి,మట్ట రామకృష్ణ, బుక్యా శివకుమార్ నాయక్,నల్లగట్ల కిషోర్,చందు నాయక్,కె వి ఆర్,దేవరపల్లి వెంకటేశ్వరావు,గుగులోత్ ప్రసాద్,నల్లగట్ల పుల్లయ్య,ఏనుముల రాము, రాళ్లబంజర కృష్ణ,తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు,అర్చేపల్లి కృష్ణ కిషోర్,తూర్పు లోకారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తరితరులు పాల్గొన్నారు.

# పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళు శంకుస్థాపన చేసిన:-, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**-వైరా నియోజకవర్గం వైరా మండలం పుణ్యపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసిన తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి , శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ మరియు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఐఏఎస్ జిల్లా సిపి సునీల్ దత్ పాల్గొన్నారు**





**వైరాసూర్యమేజర్ న్యూస్ః** వైరా నియోజకవర్గ కేంద్రం వైరా మండలం నందు పుణ్యపురం గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం దాంట్లో భాగంగానే పైలట్ ప్రాజెక్ట్ కింద పుణ్య పురం గ్రామాన్ని ఎంపిక చేసుకొని ఈరోజు గౌరవ రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారితో కలిసి స్థానిక ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన చేసినారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ గారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్మాణాన్ని వేగవంతం చేసి ప్రతి పేదవాడి కలను సహకారం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు నడుస్తుందని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సహకారాన్ని నిర్వీర్యం చేసి వారి జీవితాలతో ఆడుకొని రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసే అప్పుల ఊబిలో ముంచిన గత పాలకులు ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ఏదో మాట్లాడాలని రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే అనేక ఆరోపణ చేస్తున్నారు అది ప్రజలు గమనిస్తున్నారు మీకు ప్రజల ఆల్రెడీ బుద్ధి చెప్పారు ఇలానే మీరు ప్రవర్తిస్తే రాబోయే రోజుల్లో మీ మనుగడ కూడా ఉండదని ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాను.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల పక్షాన నిలబడి ఈనాడు వారు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్న కలను సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇల్లు ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఫస్ట్ విడుదల నాలుగు 416500 ఇళ్లను అందించడం జరుగుతుంది దాంట్లో భాగంగా ఈరోజు వైరా నియోజకవర్గ పుణ్యపురం గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 109 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టు కింద అందించడం జరిగింది ఇది చాలా శుభ పరిణామం చాలా ఆనందంగా ఉందని ఇది ఇందిరమ్మ రాజ్యంలోనే సాధ్యపడిద్దని కొనియాడారు అదేవిధంగా గత రాష్ట్ర ప్రభుత్వం గత పాలకులు చేసిన తప్పులు అనేకం పేదలకు ఇల్లు ఇవ్వకుండా కాలయాపన చేసింది ఇందిరమ్మ రాజ్యంలో గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు వచ్చింది తప్పితే రాష్ట్రం విడిపోయాక తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ఎన్నో మాయమాటలు చెప్పారు తప్పితే ఒక్క ఇల్లు కూడా ఇచ్చి ప్రజలు ఆదుకున్న పాపాన పోలేదు మాయమాటలు చెప్పి ఫామ్ హౌస్కే పరిమితమైన గత పాలకులు ఈనాడు ప్రజల్లో తిరుగుతూ ప్రజల పక్షాన పని చేస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తుంటే అది చూసి ఓర్వలేని రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లే కార్యక్రమాన్ని తీసుకొని ప్రజలకు మాయమాటలు చెబుతున్నారు అది ఎవరో ప్రజలు నమ్మరు మీ కల్లబొల్లి మాటలు ప్రజలు ఎవరు నమ్మరని తెలియజేస్తున్నాను... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మాజీ మార్కఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, రాష్ట్ర ఐడిసి చైర్మన్ మువ్వా విజయ బాబు, అధికారులు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, జిల్లా సిపి సునీల్ దత్, మండల ఎమ్మార్వో శ్రీనివాసరావు, ఎంపీడీవో, మరియు నాయకులు దాసరి దానియేలు, సూతకని జైపాల్, దొడ్డ పుల్లయ్య, పోదిల హరినాథ్, రాంపూడి రోశయ్య, లేళ్ళ వెంకట రెడ్డి, బోళ్ళ గంగారావు, పాలెటి నరసింహారావు, పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, మట్టురు కృష్ణారావు, గద్దె మల్లికార్జున్, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నాగనబోయిన కృష్ణ, గోస్ మధు, కోసూరి శ్రీను, గుమ్మ రోశయ్య, బీడీకే రత్నం, పొట్టపల్లి శ్రీను, పణితి శ్రీను, ధర్నా రాజశేఖర్, మల్లు రామకృష్ణ, నాగ సీతారాములు, కర్నాటి హనుమంతరావు, తెళ్ళూరి వీరయ్య, ఇటుకల మురళి, యంగల కృష్ణ, షేక్ జాన్ పాషా (గన్ను), ధరవత్ శంకర్ నాయక్, మున్న యాదవ్, తదితర పాల్గొన్నారు....

# పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు

## -ప్రణయ్ హత్య కేసుపై కోర్టు తీర్పు హర్షనీయం

## -కేవీపీఎస్ జిల్లాస్థాయి సమావేశంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శిటి స్కైలాబ్ బాబు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

నేటి ఆధునిక యుగంలో కూడా గ్రామ సీమల్లో కులవివక్ష అంటరానితనం ప్రత్యక్షంగా, పట్టణాల్లో పరోక్షంగా కొనసాగుతుందని దీనిని సహించబోమని ఏప్రిల్ నెలలో జరుగు ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు.మంగళవారం ఖమ్మం ఎన్ ఎస్ పి క్యాంపు మంచికంటి ఫంక్షన్ హాల్ లో జరిగిన కేవీపీఎస్ జిల్లా స్థాయి సమావేశం కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ లు అధ్యక్షవర్గంగా వ్యవహరించారు.ముఖ్య అతిథిగా హాజరైన కేవీపీఎస్ రాష్ట్ర ప్రదాన టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ, నేటికి దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, బతుకమ్మ ఆడనీయని గ్రామాలు, క్షవరం చేయకపోవడం,దసరా పండుగ సందర్భంగా జమ్మి ఆకు తెంపారని దాడి, హొటళ్ళలో రెండు గ్లాసుల పద్ధతి, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే విద్యార్థులు తినకపోవడం రచ్చబండ మీద కూర్చొనియ్యకపోవడం వంటి కులవివక్ష రూపాలు కొనసాగున్నాయని చెప్పారు. పట్టణాల్లో దళితులకు ఇల్లు అద్దెకు ఇవ్వడం లేదన్నారు ఇంకా అనేక రూపాల్లో కుల వివక్ష అంటరానితనం కొనసాగుతుందన్నారు వీటన్నిటిని పారద్రోలటానికి ఉన్న చట్టాలు జీవోలు రాజ్యాంగబద్ధమైన హక్కులను పాలకవర్గాలు అమలు చేయడంలేదన్నారు ఈ వివక్ష రూపాలపై ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటాలు నిర్మించాలన్నారు ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా కేవీపీఎస్ ప్రకటించి పూలే అంబేద్కర్ జన జాతరలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామన్నారు కుల వివక్ష అంటరానితనం ఎక్కడ కొనసాగితే అక్కడ ప్రత్యక్ష ప్రతిఘటన పోరాటం నిర్మించా లన్నారు కులవివక్ష అంటరానితనాన్ని సమూలంగా నిర్మూలనకు కేవీపీఎస్ సన్నద్ధం అవుతుందన్నారు కులవివక్ష అంటరానితనం కుల దురహంకారహత్యలు సాంఘిక బహిష్కరణలు జోగిని వ్యవస్థ ఇలాంటి వాటిని పారద్రోలటానికి ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు, రాజ్యాంగ హకుకలు, చట్టాలు అమలుకోసం ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు నల్గొండ జిల్లా కోర్టు ప్రణయ్ హత్య కేసులో ఇచ్చిన తీర్పుపట్ల ఆయన హర్షం




వ్యక్తం చేశారు రాష్ట్రంలో జరిగిన 128 కుల దురహంకార హత్యల్లో బలైన వారందరికీ నివాళులర్పించారు. కుల దురహంకార హత్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరికి నల్గొండ జిల్లా కోర్టు మాదిరిగే తీర్పులు రావాలని ఆకాంక్షించారు రాష్ట్రంలో మరో కుల దురహంకార హత్య జరగకుండా కులాంతర వివాహితులు రక్షణ చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు .సామాజిక ఉద్యమ ప్రతిఘటన పోరాటాలను సామూహికంగా పౌర సమాజం కూడా బలపరచాలని ఆయన కోరారు.కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ, జిల్లాలో కూడా ఇంకా కొన్ని గ్రామాల్లో దేవాలయ ప్రవేశం లేకపోవడం వంటి కులవివక్ష కొనసాగుతుందన్నారు. ఏప్రిల్ నెల మొత్తాన్ని మహనీయుల మాసంగా ప్రకటించుకొని వారి స్ఫూర్తితో కులవివక్షపై ప్రతిఘటన పోరాటాలు నిర్మిస్తామని చెప్పారు.జిల్లాలో అన్ని రాజకీయ పార్టీలు సంఘాలు సహకరించాలన్నారుకే.వీపీఎస్ జిల్లా నాయకులు మాచర్ల భారతి బండి రమేష్ లు మాట్లాడుతూ, కుల వివక్ష అంటరానితనం నేటికీ కొనసాగుతుండటం మన దేశం హీనస్థితికి అద్దంపడుతుందన్నారు యువతరం ఇలాంటి సామాజిక రుగ్మతులను పారద్రోలటానికి సంసిద్ధం కావాలన్నారు కులదురహంకార హత్యలకు భావితరం బలవుతుందని చెప్పారు.ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్ల సాగర్, కొమ్ము శ్రీను నకిరేకంటి చిరంజీవి సర్వేశ్వర్ రావు నరేష్ పగిడికత్తుల నాగేశ్వర్ రావు మద్దాల ప్రభాకర్ ఎస్ కె సైదులు, భద్రయ్య తిరుమల్ రావు,ఏర్పుల రాములు ఐద్వా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శులు బండి పద్మ ఎం డి బషీర్ ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు సుధాకర్ నందిపాటి పావని, నకిరేకంటి కుమారి తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ తహసిల్దార్ ఆఫీస్ ముందు ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షలు ప్రారంభం

## -ఎస్సీ వర్గీకరణకు చట్టం అయ్యేంతవరకు గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 తో పాటు ఏ ఒక్క ఉద్యోగ నియమాకాలను భర్తీ చేయరాదని డిమాండ్

## -దీక్షలను ప్రారంభించిన జిల్లా ముస్లిం మైనారిటీల అధ్యక్షులు షేక్ బాజి బాబా

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)**



ఎస్సీ వర్గీకరణ చట్టం అయ్యేంతవరకు గ్రూప్ 1 గ్రూప్ 2 గ్రూప్ 3 గ్రూప్ 4 ఇతర పోటీ పరీక్ష ఫలితాలు వెల్లడించకూడదని ఎటువంటి నియామకాలు చేపట్టిరాదని ఎమ్మార్పీఎస్ జాతీయ నేత మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఖమ్మం నగరంలో అర్బన్ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు ప్రారంభించారు. మంగళవారం ఖమ్మం జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ బాజీ బాబా దీక్షలో కూర్చున్న వారికి పూలదండలు వేసి ఈ దీక్షలు ప్రారంభించారు. మంగళవారం జరిగిన నిరాహారదీక్షలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తూరు గంటి అంజయ్య మాదిగ, ఎంఎస్పి రాష్ట్ర నాయకులుబచ్చలకూర వెంకటేశ్వర్లు మాదిగ , ఖమ్మం నగర అధ్యక్షులు తూరు గంటి రాము మాదిగ, ఎమ్మార్పీఎస్ నగర అధ్యక్షులుబాకీ శ్రీను మాదిగ, ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ ఖమ్మం నగర నాయకులు సూర్య పల్లి నాగేశ్వరరావు, బలంతు యేసు, తగరం వెంకన్న, సూరేపల్లి వెంకటరత్నం, గంట భీమయ్య, చిలుముల వెంకట్, పి వెంకట్, షేక్ బాబు, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# వివిధ సమస్యల పై మంత్రికి వినతులు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర రెవిన్యూ,గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రియ పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు.వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నేలకొండపల్లి మండల కేంద్రం లో మంత్రికి ఘన స్వాగతం పలికారు. నేలకొండపల్లి లో గృహాల పై వ్యవసాయ విద్యుత్ తీగలు వెళ్లటం వలన ప్రమాదకరంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలిగించాలని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం మంత్రికి వినతి పత్రం అందించారు.అందుకు అయ్యే ఖర్చు ను ప్రభుత్వం భరించాలని మంత్రిని కోరారు.ఈ మేరకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మైశా శంకర్, గుండా బ్రహ్మం,కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు వివో ఏ లు వినతి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మార్చి 11 :**



ఐకెపిలో గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న వివో ఏ లకు గౌరవ వేతనాలు పెంచాలని మంగళవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కు మండల వివోఏలు వినతి పత్రం అందజేశారు. గత 20 సంవత్సరాలుగా సెర్ప్ లో గ్రామ సమాఖ్యలలో స్వయం సహాయక సంఘ సభ్యులకు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సంక్షేమ పథకాలు , బ్యాంకు రుణాలు,జీవనోపాదుల కొరకు రుణాలు నేరుగా మహిళలకు అందించడంలో సేవలు అందిస్తున్నామని వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నామని వివోఏలు పేర్కొన్నారు, మంగళవారం మార్కెట్ కమిటీ వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో మహిళా ఎమ్మెల్యేతో మాట్లాడారు. మహిళల అభివృద్ధికి ప్రతిరోజు వారికి సంబంధించిన సంక్షేమం పట్ల అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. నేటికి కొన్ని సంవత్సరాల నుంచి పని చేస్తున్న పాఠశాలకు పిల్లల ఫీజులు, నిత్యవసర ధరలు పెరగడంతో, అరకొర వేతనాలతో జీవనం కొనసాగించలేక పోతున్నామని ,మహిళల ఆదాయం పెంచేందుకు శ్రమిస్తున్నప్పటికీ వారి గౌరవ వేతనాలు పెంచడం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో గౌరవ వేతనం నెలకు పదివేలు ఇస్తామని హామీ ఇచ్చిందని అట్టి హామీని అమలుపరచాలని ఈ విషయమై ఎమ్మెల్యే మాట్లాడుతూ 12వ తేదీ నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే రాగమయి తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏ లట ఏఐటీయూసీఊ జిల్లా మహిళా కన్వీనర్ వేము నాగమణి, ఏఐటీయూసీ కల్లూరు మండలం వివోఎల గౌరవ అధ్యక్షులు వేము రాంబాబు ,మండల సిపిఐ కార్యదర్శి దామాల దయాకర్ రావు, మండల వివోఏల సంఘం నాయకురాలు జొన్నలగడ్డ కుమారి , ఉబ్బన రమాదేవి ,జి కృష్ణవేణి , వెంకట్రావమ్మ ,అనూష, నాగలక్ష్మి, మెహబూబీ, కళావతి ,జ్యోతి, కళావతి, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రేణుకాను కలిసిన సింగరేణి కాంగ్రెస్ నాయకులు

## -సింగరేణి మండల అభివృద్ధికి నిధులకు వినతి...



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి మార్చి 11)రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరిని సింగరేణి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం కలిశారు.మండలంలో పార్టీ పరిస్థితిని ఎంపీకి వివరించారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో కని పెట్టుకొని ఉండి అధికారంలోకి రావటానికి కారకులైన కార్యకర్తలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.పార్టీ పదవులు,ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో తగిన ప్రాధాన్యత దక్కేలా చూడాలని కోరారు.మండలంలో వివిధ అభివృద్ధి పనులపై చర్చించి నిధులు మంజూరు చేయాలని ఎంపీ రేణుకాను వినతిలో కోరారు .గ్రామాల్లో అంతర్గత రోడ్లను సీసీ రోడ్లుగా చేయాలని దానికి ఎంపీ ల్యాడ్ నిధులను మంజూరు చేయాలని కోరారు.ఈసందర్భంగా ఎంపీ రేణుకాను శాలువతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్,మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు నాయకులు లావుడ్యా ఈర్యా,గుగులోత్ బిక్కులాల్,పులసం భద్రం,గుగులోత్ వీరన్న,హలావత్ రమేష్,వాంకతుడోత్ సక్రు,గుగులోత్ రమేష్,తేజావత్ ధనరాజ్,శ్రీనివాస్ లాకావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ కమ్యూనిస్టు యోధుడు ప్రతిఘటన పోరాట సారధి కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న)

**-సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీతెలంగాణ రాష్ట్ర కమిటీ**

**-కామ్రేడ్ పిపి, కామ్రేడ్ సాధినేని వెంకటేశ్వరరావు**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ప్రతిఘటన పోరాట యోధుడు సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్(రవన్న) తొమ్మిదవ వర్ధంతి సభ మార్చి 11న( మంగళవారం) కామ్రేడ్ ఆవునూరి మధు అధ్యక్షతన భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించారు. ముందుగా ఖమ్మం నగరంలోని జిల్లా పరిషత్ సెంటర్ నుండి ప్రారంభమైన ప్రజా ప్రదర్శన వైరా రోడ్డుమీదుగా పాత బస్టాండ్, రిక్కబజార్ హై స్కూల్ గ్రౌండ్ మయూరి సెంటర్ మీదుగా భక్తరామదాసు కళాక్షేత్రంకు చేరుకున్నది.ప్రజా ప్రదర్శన అగ్రభాగాన సిపిఐ(ఎంఎల్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ , తెలంగాణ అధికార ప్రతినిధి ఎస్ వెంకటేశ్వరరావు , ఏఐకేఎంఎస్ గౌరవ అధ్యక్షులు వి కోటేశ్వరావు, ఐఎఫ్ టి యు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్, గౌని ఐలయ్య, బండార ఐలయ్య, పి ఓ డబ్ల్యు ఝాన్సీ, మంగ తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరిగిన సభలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి పి ప్రసాద్ మాట్లాడుతూ, సూక్ష్మస్థాయిలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కి చెందినవాడు అలాంటి విప్లవకారుడి వర్ధంతి సభ జరిపి హక్కు మా పార్టీకి తప్ప మరెవరికి లేదనడం, అనవసర చర్చ చేయడం మాస్ లైన్ పార్టీకి తగదని హితవు చెప్పారు. విద్యార్థిగా ఉన్నప్పుడే విప్లవోద్యమంలో ఆకర్షింపబడిన కామ్రేడ్ రవన్న ప్రతిఘటన పోరాట పంధాని విశ్వసించి అమలు జరిపాడన్నారు. ఆచరణలో సరైన గుణపాఠాలు తీసుకుంటూ గోదావరిలోయ ప్రాంతంలో ఉద్యమాన్ని నిర్మించడమే కాదు, రాష్ట్ర ఉద్యమానికి నాయకత్వం వహించి కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేశారన్నారు. కామ్రేడ్ రవన్న మరణించిన ఆరు సంవత్సరాల తర్వాత ఏర్పడిన మస్ లైన్ వారికి రాష్ట్ర కార్యదర్శి ఎలా అవుతారని ప్రశ్నించారు. రాజకీయాలలో రాజకీయ విలువలు, నైతిక విలువలు, సంస్థ గత విలువలు నిర్మాణ విలువలు ఉంటాయని కూడా తెలియని విధంగా మాట్లాడటం మాస్ లైన్ కే చెల్లిందని,1980 నుండి రవన్న కొన్ని విధానపరమైన తీవ్ర భేదాభిప్రాయాలు ఉన్నాయని, రాజకీయ వారసత్వాన్ని మేమే కొనసాగిస్తున్నామని మాస్ లైన్ వక్రీకరణకు, అబద్దాలకు అసత్యలకు దుర్మార్గానికి వడికట్టడం ఏ ప్రయోజనం కోసం అని ప్రశ్నించారు. గత విషయాలు బయటపెట్టి తమ సంకుచితత్వాన్ని బయటపెట్టుకున్నారని, ఇటీవల ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలకు రాజకీయ ప్రతినిధులుగా, రాజ్య ప్రతినిధులుగా అనుభవించడం కాంగ్రెస్ కు ఓట్లు వేయించడం వీరి విధానానికి కామ్రేడ్ రవన్న ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించే వారు కాదని వారు అన్నారు. వీరిని షరతులతో కూడిన మద్దతు కాదు, విమర్శనాత్మక మద్దతూ కాదన్నారు ఇలాంటి మాస్ లైన్ మా పార్టీపై మా నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలను ఇకనైనా కట్టి పెట్టాలన్నారు. నేటికి రాజకీయ ప్రాముఖ్యత ఆచరణ చేసేందుకు నాయకత్వం శ్రేణులు ముందుకు సాగాలన్నారు.సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ తెలంగాణ అధికార ప్రతినిధి కామ్రేడ్ సాదినేని వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఈ సభలో చాలామందికి కామ్రేడ్ రవన్నకు తెలిసిన వారే ఉన్నారని, నేటి ప్రపంచవ్యాప్తంగా మితవాద శక్తులు తీవ్రవాదం శక్తులు అధికారం చేపడుతున్నాయని, ట్రంపు మరోసారి అధ్యక్షులు ఎన్నికైన తర్వాత పరిణామాలు శరవేగంగా మారుతున్న స్థితిలో శ్రామిక వర్గం పైన, కార్మిక వర్గం పైన తీవ్రతరమవుతున్నాయన్నారు దేశంలోని ఆదివాసీల పైన యుద్ధం సాగిస్తుంది. దీన్ని వ్యతిరేకిస్తూ ఆదివాసీలు పోరాడుతున్నారు. నక్సలిజాన్ని అంతమొందిస్తామని కేంద్రం ప్రభుత్వం ప్రకటిస్తుంది. మధ్య భారతంలో వైమానిక దాడులు చేస్తున్నారు. ప్రజలను సంఘటిత పరుస్తూ సమరశీలశక్తుల ఉద్యమాలను, ప్రజల హక్కులు కాపాడుకోవడానికి సమరశీల శక్తులను ఐక్యత నేటి అవసరం అన్నారు.ఈ సభలో సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ వి కోటేశ్వరరావు, అరుణోదయ నాగన్న, గౌని ఐలయ్య, డేవిడ్ కుమార్ ,బండారు ఐలయ్య, విప్లవ కుమార్, గౌని నాగేశ్వరరావు, రాజేంద్రప్రసాద్, కోలా లక్ష్మీనారాయణ, జజ్జుర్ వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







# 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లక్ష్యం

**-ఎన్నికల నాటికి ఇళ్లు లేని పేదవాడు మిగలకూడదు**

**-రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

నాలుగేళ్లలో రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల ను నిర్మించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర రెవిన్యూ.గృహ నిర్మాణ. సమాచార శాఖ మంత్రియ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలం లో విస్తుత పర్యటన చేశారు.వివిధ అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు.పలు అభివృద్ధి కార్యక్ర మాలను ప్రారం భించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వారం రోజులలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మా ణాలు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకు ంటున్నట్లు తెలిపారు. తొలి విడత గా నాలుగున్నర లక్షల ఇళ్ల ను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.అసలైన నిరుపేదలు ముందుగా ఇళ్ల ను -నిర్మించుకోవాలని అన్నారు.ఎన్నికల నాటిని ఇళ్లు లేని పేదవాడు మిగలకూడదని అన్నారు. ఎక్కడైనా ఉన్న వారికి ఇళ్లను ఇస్తే వాటిని రద్దు చేస్తామని హెచ్చరించారు.నాడు వైఎస్ఆర్ 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ పాలన అందించారని అన్నారు. నేను ప్రభుత్వ అందించే ఇందిరమ్మ పాలన కొనసాగుతుందని అన్నారు.ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని అన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా... అదే ఆదరణ అందించాలని అన్నారు. పదేళ్లు కన్నీళ్లు తుడిచే ప్రభుత్వం ఉందన్నారు. హామీలను అన్ని కూడా త్వరలోనే అందిస్తామని పేర్కొన్నారు. నేలకొండపల్లి లో గృహాలపై వ్యవసాయ తీగలు ఉండడం వల్ల ప్రమా దకరంగా ఉన్నాయని వాటిని వెంటనే తొలగించాలని గ్రామానికి చెందిన కాం గ్రెస్ నాయకులు గుండా బ్రహ్మం మం త్రికి వినతి పత్రం అందించారు. ఎందుకు అయి ఖర్చును ప్రభుత్వం భరించాలని మంత్రిని కోరారు.అందుకు మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మువ్వ విజయబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతా రాములు,సొసైటీ చైర్మన్ బాలాజీ,శాఖమూరి రమేష్,నెల్లూరి భద్రయ్య, కొర్లకుంట నాగేశ్వరరావు, బచ్చుకూరి నాగరాజు, కోడాలి గోవిందరావు, జెర్రిపోతుల సత్యనారాయణ, బోయిన వేణు,మైసా శంకర్,గుండ బ్రహ్మం, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు ప్రమాదంలో కౌన్సిలర్ శ్రావణ్ మృతి

**-అంతిమయాత్రలో మహా జననేత కృష్ణ మాదిగ తో**

**-గ్రామీణ వైద్యుడు శ్రీలపోగు రాంబాబు**

**-రాజకీయ నాయకులు బంధువులు స్నేహితులు రక్తసంబంధికులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

హుజూర్నగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ఫోర్ లీడర్ గా పనిచేస్తున్న కస్తాల శ్రావణ్ కుమార్ (వయస్సు 43 సంవత్సరాలు)(ఒక కుమారుడు కుమార్తె )ఓ భార్య ఉన్నారు. మున్సిపాలిటీ ఫోర్ లీడర్ గా సేవలు అందిస్తున్న నాయకుడు ఆకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మహా జననేత మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.అతనితో పాటు గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఖమ్మం జిల్లా జిల్లా నాయకుడు శ్రీలపోగు రాంబాబు నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.అంతిమ యాత్రలో వివిధ పార్టీల పార్టీల నాయకులు, అభిమానులు,కార్యకర్తలు బంధువులు,స్నేహితులు, రక్తసంబంధికులు వచ్చి భౌతిక గాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.మున్సిపాలిటీ ఫోర్ లీడర్ కస్తాల శ్రావణ్ కుమార్ మరణం పేద ప్రజలకు,బడుగు బలహీన వర్గాలకు విశారకరమని గ్రామీణ వైద్యుడు డాక్టర్ రాంబాబు వెల్లడించారు.అంతిమయాత్రలో కృష్ణ మాదిగ తో నడిచి నివాళులర్పించిన రాంబాబు. అంతిమయాత్రలో బంధువులు,స్నేహితులు,రక్తసంబందులు,రాజకీయ నాయకులు, కౌన్సిలర్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మగూడెం నుంచి లింక్ రోడ్లకు బీటీ రోడ్డు మంజూరు

**-రూ.11.80 కోట్లతో మంజూరు ప్రకటించిన మంత్రి శ్రీనివాసరెడ్డి**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని అమ్మగూడెం నుంచి లింక్ రోడ్ల కు బీటీ రోడ్డు నిర్మాణం కు రూ.11.80 కోట్ల నిధులను మంత్రి శ్రీనివాసరెడ్డి మంజూరు చేసినట్లు అమ్మగూడెం మాజీ సర్పంచ్ గండు జానయ్య, కాంగ్రెస్ నాయకులు అడపాల రామారావు తెలిపారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.. ఏళ్ల తరబడి బీటీ రహదారి నిర్మాణం కోసం పలు గ్రామాల ప్రజలు ఎదురుచూసినట్లు తెలిపారు. రహదారి సౌకర్యం లేక అవస్థలు పడినట్లు తెలిపారు. అమ్మగూడెం నుంచి వెళ్లే కోనాయిగూడెం, ఆరెగూడెం, కట్టుకూరు గ్రామాలను కలిపే నాలుగు లింకు రోడ్లు కు రూ.11.80 కోట్ల నిధుల ను కేటాయించారని పేర్కొన్నారు.మంత్రి శ్రీనివాసరెడ్డి కీ రుణపడి -ఉంటామని పేర్కొన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాలొన్నారు.



# మహిళలు అర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే సర్వతోముఖాభివృద్ధి సాధిస్తారు...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-మహిళలు డబ్బు అనే భయాన్ని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలి**

**-అనుకొని అతిధి గా గ్రామ మహిళ సమైఖ్య సమావేశానికి కలెక్టర్ హాజరు.. హర్షం వ్యక్తం చేసిన గ్రూపు సభ్యులు**

**-కేజి. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
అధునిక ప్రపంచంలో పోటీతత్వం పెంచుకుంటూ మహిళల జీవితాలలో సష్టమైన మార్పు దిశగా ఖమ్మం జిల్లాలో అడుగులు పడుతున్నాయని, భవిష్యత్తులో మహిళా అభివృద్ధికి మరింత మెరుగ్గా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మహిళా సమైఖ్య సభ్యులకు సూచించారు. మంగళవారం కలెక్టర్, వైరా మండలం పర్యటనలో వుండగా, కేజీ. సిరిపురం గ్రామ మహిళా సమైఖ్య సాధారణ సమావేశం జరుగుతుందని తెలుసుకున్న కలెక్టర్ అనుకొని అతిధిగా సమావేశానికి హాజరయ్యారు. 23 మంది సంఘ సభ్యులున్న చిన్న సమావేశానికి కలెక్టర్ రావడంతో సమాఖ్య సభ్యులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. గ్రామం పరిస్థితి, అందుతున్న సేవలు, ఏవైనా సమస్యలు ఉన్నాయా, పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల పనితీరు, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు, గ్రామ కార్యదర్శి, అధికారుల పనితీరు, పర్యవేక్షణ, అంగన్వాడి కేంద్రం, త్రాగునీరు సరఫరా తదితర వివిధ అంశాలపై మహిళలతో వారి మధ్య కూర్చొని కలెక్టర్ చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పేదరికం అంటే డబ్బు లేకపోవడం కాదని, ఉన్న డబ్బును సరైన మార్గంలో ఉపయోగించుకొని మరింత అర్థికంగా ఎదగడం ముఖ్యమని తెలిపారు. మహిళలకు ఆర్థిక, సామాజిక స్వావలంబన కలిగి ఉంటే అన్ని రంగాలలో అభివద్ధికి బాటలు పడుతాయని వివరించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం వల్ల కుటుంబాలు పురోగతి సాధించి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు ధైర్యం ఉండాలని, డబ్బు పై భయం పోవాలని, రకాల సందేహాలు, సమస్యలు ఉంటాయని వాటిని అధిగమిస్తూ కొత్త, కొత్త విషయాలను నేర్చుకుంటూ వ్యాపారాలను చేయాలని అన్నారు. మన దగ్గర ఉన్న డబ్బును రెట్టింపు ఎలా చేయాలి అనే ఆలోచన నిరంతరం ఉండాలని, మనకు సరిపోతుంది అనే భావన ఉండవద్దని, చిన్న వ్యాపారాలు ప్రారంభించి గొప్ప స్థాయికి ఎదిగిన అనేక సందర్భాలు మన ముందు సాక్ష్యంగా ఉన్నాయని గుర్తు చేశారు. మహిళలు ఆర్థికంగా బలపడాలనే సంకల్పంతో ఇందిరా మహిళా శక్తిలో భాగంగా స్త్రీ టీ స్టాల్స్, మిల్క్ పార్లర్, పాడి పశువుల యూనిట్ లు, బ్యాక్ యార్డ్ పౌల్ట్రీ, మైక్రో ఎంటర్ ప్రైజెస్, క్యాంటీన్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మహిళలతో తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు మాల్స్ కు దీటుగా ఖమ్మం నగరంలో వైరా రోడ్ నందు ఖమ్మం మహిళా మార్ట్ ను ఆకర్షణీయంగా, అధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.మహిళ సహాయక సంఘాలు, చిరు వ్యాపారులకు తోడుగా ఉంటూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ స్త్రీ టీ క్యాంటీన్ మంజూరు చేసి నిర్వాకులకు వ్యాపారంలో తోడుగా అధికారులు ఉంటున్నారని అన్నారు. యూనిట్ కేటాయించాక ఏ మేరకు లాభాలు ఉంటాయనే అంశంతో పాటు వాటి నిర్వహణ, లాభాలను పరిశీలిస్తున్నామని చెప్పారు. మహిళలు స్వయం ఉపాధి పొందాలనే ఉద్దేశ్యంతో స్త్రీ టీ క్యాంటీన్లు ఖమ్మం బ్రాండ్ ఉండే విధంగా ఏర్పాటు చేశామని అన్నారు. ప్రభుత్వం తరపున యూనిట్ గ్రౌండ్ చేసి, స్థల గుర్తింపు, ఏమేం అమ్మాలి, నాణ్యతపై క్షుణ్ణంగా చర్చించి , శిక్షణ ఇప్పించాకే వారికి అర్థిక సహాయం అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.జీవనోపాధి పెంపుదల, వ్యాపారాల నైపుణ్యాభివృద్ధికి అందించే సూచనలు, అనుభవాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, మహిళలకు అవసరమైతే అదనపు శిక్షణా కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తుమని అన్నారు. మహిళలు వ్యాపార నిర్వహణ లో పంచసూత్రాలను పాటిస్తూ ధైర్యంగా ముందడుగు వేసి విజయవంతం కావాలని, మీకు, మేము ప్రభుత్వం, అధికారులు అండగా ఉంటూ, కావల్సిన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న వడ్డెర సంఘం నేతలు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



ఈరోజు పండితాపురం కొం డాయిగూడెం కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ పార్వతి సమేత రామ లింగేశ్వర స్వామి దేవస్థానంలో పురోహితులు గారు తంబళ్ల శాస్త్రి శర్మ అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం కామేపల్లి మండలం జిల్లా అధ్యక్షులు ఆర్ రమణయ్య గారు మండల యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య గారు మండల ఉపాధ్యక్షులు చల్లా వీరన్న గారు మండల అధ్యక్షులు రాయల వీరన్న దోమల కొండ మరియు కుల బంధువులను సకల పూజా కార్యక్రమాలు నిర్వహించి మరియు మండలంలోని ప్రజలందరూ సుఖశాంతులతో సకల సౌభాగ్యాలతో వర్ధిల్లాలని స్వామివారి కరుణ కటాక్షాలు కుల బాంధవుల పైన ప్రజల పైన ఉండాలని దీవించి తీర్థ ప్రసాదాలు ఆలయ ఆలయ కమిటీ సభ్యులు ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో మల్లి బాబు గారు జననపులింగయ్య గారు దండుగుల దేవేంద్ర గారు నరసింహా నాయక్ గారు శబరి మల్లీ ఎం మహేష్ పాల్గొనడం జరిగింది

# నారాయణ జమ్మిబండ స్కూల్‌లో లెడ్ కాన్ఫరెన్స్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





జమ్మిబండ నారాయణ పాఠశాల లో నర్సరీ పిపి1 , పిపి2 క్లాసులకు లెడ్ కాన్ఫరెన్స్ ఘనంగా జరిగింది . ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా ఖమ్మం 50వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ విచ్చేసి తిలకించి పిల్లల్ని కొనియాడారు . పిల్లలు సెంట్రల్ ఆఫీస్ టి.ఎల్.ఎం లు చాలా చక్కగా తల్లితండ్రులకు వివరించారు . అన్ని నెలల యాక్టివిటీస్ తల్లితండ్రులకు వివరించారు . సంవత్సరం మొత్తం జరిగిన యాక్టివిటీస్ మరియు బోధనాంశాలు చూపరులకు చూపడం జరిగింది . ఈ కార్యక్రమం ఏజీఎం రాంకీ ఆధ్వర్యం లో జరిగింది . ఈ కార్యక్రమం లో ఆర్ ఐ క్రాంతి , కో ఆర్డినేటర్ లు ప్రవీణ్ , వినోద , నీలిమ ఏవో నరసింహా రావు పాల్గొన్నారు .

# ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరికీ గ్రూపు వన్ టులో ర్యాంకులు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



కామేపల్లి మండలం గోవింద్రాల బంజర గ్రామానికి చెందిన గంగారపు సాయి కృష్ణమా నాయుడు s సత్యనారాయణ ప్రస్తుతం ఖమ్మం డి ఎమ్ ఎహె వో ఆఫీసులో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నాడు. మరియు మరొక కుమారుడు గంగారపు రత్నేశ్వర నాయుడు కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్లో ఖమ్మంలో జూనియర్ అసిస్టెంట్గా విధులు నిర్వహిస్తున్నాడు. సాయి కృష్ణ నాయుడు గ్రూపు వన్ లో 435 మార్కులు గ్రూప్ 2 లో 895 మార్కులు సాధించాడు. రత్నేశ్వర నాయుడు గ్రూపు వన్ లో 467 మార్కులు గ్రూప్ టు లో స్టేట్ 1097 ర్యాంకు సాధించాడు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు గ్రూప్ ఎగ్జామ్ లో విజయం సాధించడంతో గ్రామానికి చెందిన వర్గాల వారు వాడు ఇరువురుని అభినందించారు.

# మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం .

**- ఎన్ ఎస్ యు ఆధ్వర్యంలో ...**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
మంగళవారం నాడు ఎన్ ఎస్ వి ఐ నియోజకవర్గ అధ్యక్షులు ఆర్యపల్లి సందీప్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక రింగ్స్ సెంటర్ నందు విద్యార్థులు పాల్గొని సత్తుపల్లి పట్టణంలో మొదటి విడతలో 200 కోట్లు ఇంటిగ్రేటెడ్ స్కూల్ కు ప్రకటన చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు కి, రెవెన్యూ శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి కి , సత్తుపల్లి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మొదట విడతలు రావడానికి ఎంతగానో కృషి సత్తుపల్లి శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ కి సత్తుపల్లి నియోజకవర్గం విద్యార్థులు ఒక పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు జొన్నలగడ్డ రాజు, యశ్వంత్, తేజ, మల్లెల వెంకీ, పూర్ణ కంటి శ్యామ్, జానపాటి ప్రదీప్, వరికంటి సుమ్యేల్, నవనీత్ ,రాజా మరియు ఎన్ఎస్యుఐ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను దంపతులను ఆశీర్వదించిన మంత్రి పొంగులేటి....



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
మండలంలోని గురవాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి కుమార్తె వివాహం ఇటీవల కాగా మంగళవారం నూతన వధూవరులను వారి ఇంటికి వెళ్లి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నూతన దంపతులను ఆశీర ్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని శుభాకాంక్షలు తెలిపి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ "ఖమ్మం" మంత్రి "తుమ్మల"యజ్ఞం

**-తుమ్మల సంకల్పం దిశగా అడుగులు**
**-ఖమ్మం నగరపాలకానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ**
**-రూ.249 కోట్లతో అండర్ డ్రైనేజ్ కి శ్రీకారం**
**-దశాబ్దాల సమస్యలకు పరిష్కారం**
**-భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నిర్మాణం**
**-ఆకర్షణీయంగా రూపాంతరం చెందనున్న ఖమ్మం నగరం**
**-మంత్రి తుమ్మల చేతుల మీదుగా శంకుస్థాపన**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

స్వచ్ఛ ఖమ్మం యజ్ఞం దిశగా వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అడుగులు వేస్తున్నారు. ఆకర్షణీయమైన , మురుగునీరు దుర్వాసన దోమల బెడద తదితర సమస్యలకు చెక్ పెట్టేలా ఖమ్మం నగరపాలక సంస్థలో మార్పులకు శ్రీకారం చుట్టారు. ఖమ్మం నగరంలో అండర్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఆలోచన తడువుగా అమలకు పూనుకున్నారు. తన సంకల్పానికి కేంద్రం అమృత్ పథకం కింద నిధులు మంజూరు చేసింది. ప్రజలకు మురుగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలకుపూనుకున్నారు. ఖమ్మం నగర రూపురేఖలు మారేలా అపార అనుభవం ముందుచూపు కలిగిన మంత్రి తుమ్మల సమస్యలు లేని సుందర ఖమ్మం కోసం ప్రణాళికలు చేశారు. మహా అద్భుత ఘట్టానికి ఖమ్మం నగరపాలకంలో సాయంత్రం ఐదు గంటలకు శంకుస్థాపన కార్యక్రమానికి ముహూర్తం నిర్ణయించారు.

**ఖమ్మం గుమ్మం అభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా..**
**వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

దిన దినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం నగరాభివృద్ధికి ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తూ అందుకు అవసరమైన నిధులను వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తున్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు ఖమ్మం నగరంలోని 10వ డివిజన్లో అమృత్ పథకం కింద రూ.249 కోట్లతో భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థకు మంత్రి తుమ్మల శంకుస్థాపన చేయనున్నారు. ఈ పథకం లో బాగంగా 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ (ఊర చెరువు నుండి దంసలాపురం చెరువు వరకు), డ్రైనేజీ వ్యవస్థకు రూపకల్పన చేశారు. ఈ మురుగు నీటి డ్రైన్ లు అంతర్గత పైప్ లైన్ లను అనుసంధానం చేసి మురుగునీటి శుద్ధి కేంద్రంకు తరలించుట, దంశలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం మరియు పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. అలాగే రూ.1200 కోట్లతో ఖమ్మం నగర సమగ్ర భూగర్భ మురుగునీటిపారుదల వ్యవస్థ నిర్మాణం కోసం మరియు 250 కోట్లతో వరద నీటి నివారణ డ్రైన్ లు డిపిఆర్లను ప్రభుత్వానికి అందించినట్లు మంత్రి తుమ్మల వెల్లడించారు. అండర్ డ్రైనేజీ వ్యవస్థ ద్వారా ఖమ్మం నగరపాలకంలో 17 డివిజన్లకు లబ్ధి చేకూరనుంది.

**వరదలు....మురుగునీటికి చెక్....**

ఖమ్మం నగరంలో నగరంలో ఇటీవల కురిసిన వర్షాలకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని భయం భయంగా గడిపారు. ప్రజల కష్టాలను చూసిన మంత్రి తుమ్మల శాశ్వత పరిష్కారం దిశగా ప్రణాళికలు చేశారు. వరద నీటిని , మురుగు నీటిని రోడ్లపై పారకుండా నగరానికి వరద మంపు, మురుగునీరు సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో వరద నీటికి చెక్క పెట్టవచ్చని ఆలోచించి ఈ నిర్ణయానికి పూనుకున్నారు.




**దశాబ్దల సమస్యకు శాశ్వత పరిష్కారం...**

ఖమ్మం కార్పొరేషన్ లో చిన్నపాటి వర్షాలకు రోడ్లన్నీ వాగులు వంకలను తలపిస్తున్నాయి. ఆ వర్షాలకు మురుగు నిరంత రోడ్లపైకి చేరి తీవ్ర దురావ్యసన వెదజల్లడం, దోమల వ్యాప్తి చెందడంతో అపరిస్కృత వాతావరణం నెలకొంది. ఖమ్మం నగరాన్ని ఆకర్షణీయంగా అద్భుతంగా అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి రూపకల్పన చేశారు. ఈ నిర్మాణంతో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. రోడ్లపై దుర్వాసన లేకుండా దోమల నివారణకు ఎంతగానో ఉపయోగపడనుంది. మురుగునీటి శుద్ధి కేంద్రంతో ఆ నీరు ఉపయోగంలోకి రానుంది. దీనిని పరిశ్రమలకు వ్యవసాయానికి వాడుకునే అవకాశం ఉంటుంది. అలాగే దీని నుంచి వచ్చిన వ్యర్థాలు సైతం సేంద్రీయ ఎరువులుగా వాడుకోవచ్చు. అండర్ డ్రైనేజీ వ్యవస్థతో ప్రజలకు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో రోగాల నుంచి కాపాడేందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. రోడ్లపై ఎక్కడా కూడా మురుగు నీరు కనిపించదు.

# సభ్యత్వ నమోదు సభ సక్సెస్ పై టీడబ్ల్యూజేఎఫ్ హర్షం

**-హక్కుల సాధనకు పోరాటాలు**
**-ఇండ్ల స్థలాల సాధనకు ప్రత్యక్ష కార్యాచరణ**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సోమవారం ఖమ్మంలో చేపట్టిన సభ్యత్వ నమోదు సభ విజయవంతం కావడం పై యూనియన్ హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు మంగళవారం ఫెడరేషన్ ఖమ్మం జిల్లా కమిటీ ప్రకటన విడుదల చేసింది. జిల్లా వ్యాప్తంగా విలేకరులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభ్యత్వ నమోదు చేయించుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అన్ని రకాల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని యూనియన్ రాష్ట్ర జిల్లా నేతలు భరోసా కల్పించారు. పదవుల కోసం పాకులాడకుండా జర్నలిస్టుల సంక్షేమ ధ్యేయంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. జర్నలిస్టుల హక్కుల సాధనకు పోరాటాలు చేయాలని, దీనిలో భాగంగా అన్ని నియోజక వర్గాల వారీగా సభ్యత్వ నమోదు సమావేశాలు నిర్వహించాలని యూనియన్ నేతలు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల పై తప్పుడు కేసులు బనాయించి అదుపు ఆజ్ఞల్లో ఉంచుకోవాలని కొందరు ప్రయత్నిస్తుండటం సరికాదని సభ అభిప్రాయపడింది. మండల స్థాయి నుంచి మొదలు జిల్లా కేంద్రం వరకు జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని నేతలు కోరారు. త్వరలో దీనిపై ప్రత్యేక్ష కార్యాచరణ చేపడతామని ప్రకటించారు. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో ఇండ్ల స్థలాలు కేటాయించిన తీరుని ఫెడరేషన్ స్టడి చేసి అధికారుల దృష్టికి తీసుకువెళ్లిందని తెలిపారు. రానున్నవిద్యా సంవత్సరంలో జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో యాభై శాతం రాయితీ విధా నాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేసారు. జర్నలిస్టులపై భౌతిక దాడులను అరికట్టాలని ఫెడరేషన్ నాయకులు కోరారు. అక్రిడేటెడ్ జర్నలిస్టుల ఇండ్లల్లో జరిగే శుభకార్యాల కోసం ప్రభుత్వ కమ్యునిటీ, ఫంక్షన్ హాల్స్ ఉచితంగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని సౌకర్యాలతో కూడిన ప్రెస్ క్లబ్ ని జిల్లా కేంద్రంతో పాటుగా నియోజక వర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని కోరారు. అక్రిడిటేషన్ కార్డులు , హెల్త్ కార్డులు తక్షణం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సభలో మొత్తం 205 సభ్యతాల్వలు నమోదైయ్యాయి. నియోజక వర్గాల వారిగా సభ్యత్వ నమోదుకు ప్రణాళిక రూపొందించినట్లు యూనియన్ బాధ్యులు పల్లా కొండల్ రావు, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, ఆవుల శ్రీనివాస రావు, కొత్త యాకేష్, కూరాకుల గోపి, షేక్ జానీ పాషా, యెగినాటి మాధవరావు, మానుకొండ రవికిరణ్, కొమిరె వెంకటేశ్వర్లు, అయ్యప్ప, సంజీవరావు, రాంపుడి నాగేశ్వరరావు, తాళ్లూరి రమేష్, షేక్ సుభాన్, మధు శ్రీ, కెమెరామెన్ పాషా, అర్షద్, శరత్ తదితరులు తెలిపారు.

# చిలుకూరు గ్రామానికి 37 ఇందిరమ్మ గృహాలు మంజూరు

**-గృహ నిర్మాణ పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజ**



**మధిర : సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని మోడల్ విలేజ్ గా ఎంపికైన చిలుకూరు గ్రామానికి గృహ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన 37 ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను మంగళవారం అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సూచించారు.

అనంతరం స్కూలు భవనాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఏపిఎం శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి మరీదు కొండల రావు, స్థానిక నాయకులు నిడమానూరు వంశీకృష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దాసాంజనేయ ఆలయ కమిటీ చైర్మనగా చావా శ్రీనివాసరావు

**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

వైరా ప్రాజెక్టు అలుగుల వద్ద గల పురాతన దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు సమావేశం చింత నిప్పు వెంకటయ్య అధ్యక్షతన జరిగి ంది ఈ సమావేశంలో గత నెల 23వ తారీకు నాడు జరిగినటువంటి శ్రీ హనుమాన్ చాలీసా సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహొత్సవము మరియు అన్నదాన కార్యక్రమాలకు వచ్చినటువంటి విరాళాలు మరియు అయిన ఖర్చులు మొదలగు అంశాలు చర్చించి ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా దాసాంజనేయ స్వామి ఆలయ కమిటీని (స్వచ్ఛంద ఆలయ సేవ, కార్యక్రమాల నిమిత్తం ) పునర్వ్య వ్యవస్థీకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా చావా శ్రీనివాసరావు ను ఏకగ్రీవంగా ప్రకటించారు గౌరవ అధ్యక్షులుగా ముళ్ళపాటి సీతారాముల పెద్దిరెడ్డి రామకృష ఉపాధ్యక్షులుగా మన్నేపల్లి ప్రదీప్ కార్యదర్శిఏలూరు వెంకటేశ్వరరావు కోశాధికారి మిట్టపల్లి కిరణ్ కుమార్సహాయ కార్యదర్శిగా పెద్దప్రోలు లక్ష్మయ్య ఉపాధ్యక్షురాలుగామాదినేని సునీతమహిళా కార్యదర్శిగా రాయల అన్నపూర్ణ కార్యదర్శులుగా ఎరమల శ్రీనివాస రెడ్డి . జాలాది కోటేశ్వరరావు తాళ్లపల్లి కృష్ణారావు హరి రమేష్ గ్రంధె విశ్వేశ్వరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా దాసాంజనేయ స్వామి ఆలయ పరిసరాల్లో ఉన్న ఉప్పలమ్మ తల్లి మరియు ఎల్లమ్మ తల్లి అబివృద్ధి కమిటీని కూడా నిర్వాహకులు ప్రకటించారు గుడులు అభివృద్ధి చైర్మన్ గా పెద్దిరెడ్డి రామకృష్ణ సభ్యులుగా ఊరుకొండ శ్రీనివాసరావు బండారుపల్లి రవీంద్రబాబు చెరుకూరి శ్రీనివాసరావు రేగళ్ల శ్రీనివా



సరావు చావా కాంతారావు వెలిశెట్టి నరసింహారావు మేక నాగేశ్వరరావు మాడపాటి కిషోర్లను ఏకగ్రీవంగా ఆమోదించారు చైర్మన్ లుగా ఎన్నికైన చావా శ్రీనివాసరావును పెద్దిరెడ్డి రామకృష్ణను చింత నిప్పు వెంకటయ్య ఊరుకొండ వెంకటేశ్వరరావు అన్నదాత వెంకటేశ్వరరావు గుంటి రవి తదితరులు అభినందన తెలిపి ఘనంగా సన్మానించారు.